Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 233 పేజీలు 8 వెల : 5 బుధవారం 25 మార్చి 2026

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

ఉత్తేజిత దినపత్రిక UV9

Contact : 94401 40418, 63038 17489



## హైదరాబాద్‌లో భారీ వర్షం

## మిట్టల్ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్రకు వరం

**ఇక్కడి పారిశ్రామిక అభివృద్ధిలో కీలకం**

**కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు**



2లో..

లక్షలాదిమందికి పైగా నిరుద్యోగులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించనుందని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. ఏటా 17 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ ముందుకు సాగనుందని వివరించారు.



2లో..

## పార్లమెంటులో వైసిపికి 11 వనంబర్ గది

**కంగారుతో మార్చాలని స్పీకర్‌కు వినతి**

**12 నంబరు కేటాయిస్తూ ఆదేశాలు**



## సిఎం చంద్రబాబుతో సంజయ్ దత్ భేటీ

### అమరావతిలో ఫిలిం సిటీ వ్యవహారాలపై చర్చ

అమరావతి: అమరావతిలో త్వరలోనే ఏపీలో భారీ సినీ స్టూడియోలు లేదా అంతర్జాతీయ స్థాయి ఫిలిం సిటీ నిర్మాణంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం కనిపిస్తోంది. మంగళవారం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సంజయ్ దత్ బృందం నేరుగా వెలగపూడిలోని సచివాలయానికి వెళ్లి ముఖ్యమంత్రిని కలిశారు. గత ఫిబ్రవరిలో ముంబై వేదికగా మంత్రి నారా లోకేశ్‌తో జరిగిన చర్చల కొనసాగింపుగానే ఈ పర్యటన సాగుతున్నట్లు తెలుస్తోంది. సంజయ్ దత్‌తో పాటు బాలీవుడ్‌కు చెందిన ముగ్గురు కీలక ప్రముఖులు ఈ భేటీలో పాల్గొన్నారు. గౌరవ్ దూబే , కునాల్ పటేల్, అనుజ్ కుమార్ వీరిలో ఉన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఒక భారీ ఫిలిం సిటీ లేదా సినిమా హబ్ అవసరం ఎంతైనా ఉంది. గతంలో లోకేశ్‌తో జరిగిన భేటీలో సంజయ్ దత్ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపారు. ఈ ఫిలిం సిటీని అమరావతి పరిసరాల్లో లేదా విశాఖపట్నంలో ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. సినిమా షూటింగ్‌ల కోసం ఏపీని ఒక గమ్యస్థానంగా మార్చడానికి ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, మౌలిక సదుపాయాలపై సీఎం చంద్రబాబు సంజయ్ దత్ బృందానికి వివరించినట్లు తెలుస్తోంది. ఏపీలో సినిమా ఇండస్ట్రీకి అవసరమైన లొకేషన్లు పుష్కలంగా ఉన్నాయి. సంజయ్ దత్ వంటి అగ్ర నటులు ఇక్కడ స్టూడియోలు లేదా ఫిలిం సిటీలను నిర్మిస్తే స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది. బాలీవుడ్, సౌత్ సినిమాల కలయికతో ఏపీ సినీ హబ్‌గా మారుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.




## పునర్విభజనతో మరిన్ని అవకాశాలు

**పునర్విభజనపై వాస్తవిక దృక్పథంతో ముందుకు వెళ్దాం**

**గెలుపే లక్ష్యంగా స్థానిక పోరుకు సిద్ధమవ్వండి**

**నిలబడిన ప్రతి చోటా జనసేన జెండా ఎగిరేలా కష్టపడండి**



2లో..

## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు

కోవిడ్ తరహా సంక్షోభం

నేడు అఖిలపక్షంతో ప్రభుత్వం భేటీ ?



2లో..

## మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు

క్రిస్టియానిటిలో కుల వ్యవస్థ లేదు

క్రిస్టియన్ మతం స్వీకరిస్తే ఎస్సీ,ఎస్టీ హక్కులు ఉండవు

హిందువుల,సిక్కు, బౌద్ధ మత్‌స్థులకే కుల హక్కులు

ఎపి హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం కోర్టు



2లో..

క్షయవ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తం

## అవసరం

వ్యాధి లక్షణాలు గుర్తించి చికిత్స తీసుకోండి

ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందిస్తోంది

నాపా ప్రతినిధుల అవేర్‌నెస్ కార్యక్రమం అభినందనీయం

వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



2లో..

## ఇవి వాహనాలపై 20శాతం డిస్కౌంట్

# మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు

న్యూఢిల్లీ: మతమార్పిడికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మతం మారిన ఎస్సీలకు ఆ హోదా ఉండదని స్పష్టం చేసింది. క్రిష్టియన్‌లోకి మారిన వారికి ఎస్సీ కింద లభించే వెసలుబాటు ఉండదని తేల్చింది. మతం మారితన తరవాత అట్రాసిటీ చట్టం కింద కేసులపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. క్రైస్తవంలోకి మారిన వారు ఎస్సీ హక్కులు పొందలేరని స్పష్టం చేసింది. హిందువులు, బౌద్ధులు, సిక్కులు మాత్రమే ఆ హక్కులు పొందుతారని పేర్కొంది. ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ చింతాడ ఆనంద్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టి.. మంగలశారం తుది ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్ చింతాడ ఆనంద్ ఎటువంటి అనుమతులు లేకుండా చర్చి నిర్వహించడంపై అక్కల రామిరెడ్డితో పాటు స్థానికులు అభ్యంతరం తెలిపారు. వారిపై అట్రాసిటీ నిరోధక చట్టం కింద ఆనంద్ కేసు పెట్టారు. ఆ కేసును కొట్టివేయాలంటూ రామిరెడ్డి, స్థానికులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. చింతాడ ఆనంద్ పాస్టర్‌గా పనిచేస్తుండటంతో క్రైస్తవుడవుతారని.. రాజ్యాంగం ప్రకారం షెడ్యూలు కులాలకు సంబంధం ఉండదని రామిరెడ్డి తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. పుట్టుకతో హిందువు అయినా.. క్రైస్తవం స్వీకరించడంతో ఆనంద్ షెడ్యూల్ కులానికి చెందరని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అట్రాసిటీ చట్టంలోని సెక్షన్లు ఆయనకు వర్తించవని, ఫిర్యాదు చట్ట వ్యతిరేకమని.. తమపై పెట్టిన కేసుకు విచారణార్హత లేదని వాదించారు. రామిరెడ్డి తరఫు న్యాయవాదుల వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. క్రైస్తవ మతంలో కులవ్యవస్థ లేదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన వారికే ఎస్సీ హక్కులు పొందే అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ అంజరియా ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించింది. హిందూ, బౌద్ధ, సిక్కు మతాల్లోని వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా కాకుండా మతం మారితే ఎస్సీ హోదా రద్దవుతుందని తేల్చి చెప్పింది. క్రైస్తవ మతంలోకి మారి పాస్టర్‌గా పని చేస్తున్న వ్యక్తి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని స్పష్టం చేసింది. పాస్టర్ ఆనంద్ దశాబ్దానికి పైగా క్రైస్తవంలో ఉన్నారని.. తిరిగి మారలేదని నిరూపణ అయిందని ధర్మాసనం పేర్కొంది.

# క్షయవ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తం అవసరం

హైదరాబాద్: క్షయవ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. ఇది సమాజానికి పట్టిన చీడ అన్నారు. కేం÷–దర రాష్ట్ర ప్రభుత్వాలు క్షయవ్యాధి న ఇవారణకు అనేక చర్యలు తీసుకుంటున్నా..మళ్లీ ఇది విజృంభించడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. క్షయ లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం ఉచిత వైద్యం అందిస్తోందని అన్నారు. అంతర్జాతీయ క్షయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి మాట్లాడారు. అనుమానం ఉన్న ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలన్నారు. లేకుంటే ఒకరి నుంచి మరొకరికి ఇది వ్యాప్తి చెంది సమాజానికి సవాల్ చేయగలదన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో యువ పల్మనాలజిస్టులు చేపట్టిన చైతన్య కార్యక్రమాన్ని మంత్రి అభినందించారు. ప్రతి ఒక్కరూ ఇలా చైతన్యం చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈ క్రమంలో సామాజిక బాధ్యతగా గుర్తించిన యువ వైద్యులు ఓ బృందంప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, చైతన్యం చేయడానికి పూనుకున్నారు. హైదరాబాద్ నగరంలో పెద్ద ఎత్తు ప్రచార కార్యక్రమాలకు దిగారు. మంగళవారం ప్రపంచ టిబి దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల్లో చైతన్యం కోసం వాకథాన్ నిర్వహించారు. ఆదివారం సంజీవయ్యపార్క్‌లో నిర్వహించిన వాకథాన్‌తో పాటు మంగళవారం కెబిఆర్ పార్క్‌లో కూడా దీనిని నిర్వహించారు. న్యూ ఏజ్ పల్మనాలజిస్ట్స్ అసోసియేషన్ కోర్ కమిటీ నాపా ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టింది. ఇందులో ప్రముఖ పల్మనాలజిస్టు డాక్టర్లు డా. అంకిత్ కోట్ల, డా. వివేక్ వర్ధన్ వీరపనేని,డా. బి. అనిరుధ్,డా. రోహిత్ రెడ్డి,డా. గోవర్ధన్ రెడ్డి, డా. కె. ప్రశాంత్ ,డా. ఉపేంద్ర, డా. ఓబుల్ రెడ్డిలు ఉన్నారు. వీరంతా కలసి ఈకార్యక్రమం ద్వారా ప్రజాచైతన్యం కోసం వాకథాన్ మంగళవారం కెబిఆర్ పార్క్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీనియర్ పల్మనాలజిస్టు డాక్టర్లు డా. విష్ణున్ రావు వీరపనేని, డా. సుధాకర్ కంది,డా. టిఎల్ఎన్ స్వామి,డా. దయానంద్ తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచవ్యాప్తంగా 18 లక్షల మరణాలతో 1.04 కోట్ల కొత్త కేసులు నమోదైనవి అని నివేదించిందని అన్నారు. అవగాహనను పెంచడానికి, ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని 1982 నుండి ప్రతి సంవత్సరం మార్చి 24న జరుపుకుంటున్నామని అన్నారు. తమ బాధ్యతగా నాపా ప్రతినిధులంతా కలసి ప్రజలను చైతన్యం చేపేందుకు ముందుకు వచ్చామని నాపా ప్రతినిధి డాక్టర్ వివేక వర్ధన్ వీరపనేని అన్నారు. ప్రజలు అప్రమత్తం కావలని, సకాలంలో వైద్యుల సలహాలు తీసుకుని, చికిత్సకు సిద్దం కావాలని వీరంతా సూచించారు.ò

# ఇవి వాహనాలపై 20శాతం డిస్కౌంట్

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) తీసుకువస్తున్నట్లు తెలిపారు. రూ.1000 కోట్ల ఆదాయం నష్టమైనా ఈవీ వాహనాలు తీసుకొస్తున్నామని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ కాలుష్య రహిత రాష్ట్రంగా ఉండాలని ప్రయత్నిస్తున్నామని.. అందుకోసం ఈ ప్రయత్నం తీసుకువచ్చామని మంత్రి పొన్నం తెలిపారు. ఈవీ ఆటోలతోపాటు బస్సులను సైతం తీసుకుని వస్తున్నామన్నారు. నగరాన్ని క్యూర్ చేయాలని ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలోని వివిధ ప్రధాన నగరాలు.. తీవ్ర కాలుష్యంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. వాహనాల నుంచి వెలువడే కాలుష్యం వల్లే ఈ విధంగా తయారవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యాయనాల ద్వారా వెల్లడైంది. ఈ నేపథ్యంలో వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది.

# బడ్జెట్‌ను కూడా జీర్ణించుకోలేని బిఆర్ఎస్

కల్పించడం నేరమా అని నిలదీశారు. కుటుంబంలో పెద్ద మరణిస్తే.. ఆ కుటుంబ పరిస్థితి తలకిందులైపోతుంది. అలాంటి కుటుంబాలకు ఆర్థిక సమస్యలు ఉండకూడదని బీమా కల్పించాం. సంక్షేమ పథకాల గురించి చెబుతుంటే.. వినడానికి బీఆర్ఎస్‌కు సమయం లేదా? క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కావాలని ఉద్యోగులు పదేళ్ల నుంచి అడుగుతూనే ఉన్నారు. గతంలో వారు మాట్లాడేందుకు కూడా భయపడే పరిస్థితి కల్పించారు. గతంలో నేను ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదు. డిప్యూటీ సీఎం హోదాలో బడ్జెట్ ప్రవేశ పెడితే.. బడ్జెట్ పత్రాలు చించి సభ నుంచి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ సభ్యులు చెప్పిందే మేం వినాలి.. వినకపోతే మేం వెళ్లిపోతామంటున్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని చులకనగా చూడకండి అంటూ భట్టి చురకలంటించారు. రైతు భరోసా పథకాన్ని బీఆర్ఎస్ ఎన్నికల స్కీమ్‌గా మార్చుకుంది. 2018లో ప్రజలు ఓట్లేసేందుకు క్యూలైన్‌లో ఉండగా.. రైతు భరోసా నిధులు జమచేశారు. మేం ఎప్పుడూ ఎన్నికల కోసం రైతు భరోసా నిధులు జమచేయలేదు. రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు రూ.500 అదనపు బోనస్ ఇస్తున్నాం. రైతులకు ఉచిత కరెంట్ పథకం పేటెంట్ హక్కు మాదే. వ్యవసాయాన్ని పండగలా చేసిందే కాంగ్రెస్. మా ప్రభుత్వం రాగానే రైతులకు ఒకేసారి రుణమాఫీ చేసింది. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదన్నదే బీఆర్ఎస్ ఆలోచన అంటూ దుయ్యబట్టారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే మా లక్ష్యం అని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో భట్టి విక్రమార్క ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజలను, ఉద్యోగులను నిర్బంధించిన వారు.. ఇప్పుడు ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన బ్జడెట్‌ను వినే ఓపిక లేక సభ నుంచి వెళ్ళిపోవడం వారి అహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. గత పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న నాకు జరిగిన అవమానాలు రికార్డుల్లో స్పష్టంగా ఉన్నాయి. ప్రజల సమస్యల కోసం మైక్ అడిగితే ఇవ్వని వారు, నేడు మేము ప్రతి అంశానికి సమాధానం ఇస్తామన్నా వినకుండా పారిపోతున్నారని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, తమ ఆలోచనలన్నీ ప్రజల అవసరాల చుట్టూనే తిరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుందని భట్టి తెలిపారు. ఏదైనా కారణంతో ప్రభుత్వ ఉద్యోగి మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడకూడదన్న ఉద్దేశంతో రూ. 1.20 కోట్ల ప్రమాద భీమా కల్పించామని, దీనివల్ల 7.50 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని వివరించారు. గతంలో ఉద్యోగులను హౌస్ అరెస్టులు చేసి, భయం భయంగా బతికించిన బీఆర్ఎస్ నేతలకు ఈ సంక్షేమం ఇష్టం లేకే సభను వీడారని విమర్శించారు. పేద విద్యార్థులు ఖాళీ కడుపుతో బడికి రావద్దన్న ఆలోచనతో పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగిజావ అందించాలని నిర్ణయించామన్నారు. అంతేకాకుండా, ఇంటర్ విద్యార్థులకు కూడా మొట్టమొదటిసారి మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయబోతున్నామని, ఈ అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ప్రతిపక్షం బ్జడెట్ కాగితాలు చించి చెవిలో పెట్టుకుని వెళ్ళిపోయారని ఎద్దేవా చేశారు. వ్యవసాయాన్ని పండుగ చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని చెబుతూ, ఉచిత విద్యుత్ అనేది కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందించేందుకు రూ. 14 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు.

# జీవన్‌రెడ్డితో ఫలించని పిసిసి చీఫ్ దౌత్యం



జగిత్యాల: తన పదేళ్ల ఒంటరి పోరును పార్టీ అధిష్ఠానం చిన్నచూపు చూసిందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పీసీసీ చీఫ్ పదవి రాకున్నా.. పార్టీ అధికారంలోకి వచ్చినందుకు సంతోషపడ్డానన్నారు. మంగళవారం జగిత్యాలలోని తన నివాసానికి పార్టీ అధిష్ఠానం పంపిన దూతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాల్లో తనది పూలబాట కాదని.. ముళ్ల బాట అని స్పష్టం చేశారు. పీసీసీ చీఫ్ కాబట్టి రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి, సీఎల్పీ లీడర్ కాబట్టి భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారన్నారు. కానీ తాను శాసన మండలిలో నేతను అని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గుర్తు చేశారు. మరి తనకెందుకు అన్యాయం చేశారంటూ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలను ఈ సందర్భంగా జీవన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపుల్లో మనకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదర్శం కాదు కదా? అంటూ కాంగ్రెస్ నేతలకు ఆయన చరకలంటించారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనలు ఏమిటి? మనం చేస్తున్నదేమిటంటూ రాష్ట్రంలోని పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా నిలదీశారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ వంటి నేతలు ఇచ్చిన హామీ అమలు కాకపోతే పార్టీ ఎందుకంటూ జీవన్ రెడ్డి ఈ సందర్భంగా కొంత అసహనం వ్యక్తం చేశారు. అధిష్ఠానం తనను బుజ్జగించలేదని చెప్పారు. తాను పార్టీ వీడి వెళు_న్నానని తెలిసి.. అలా వచ్చి వెళ్లారంటూ కాంగ్రెస్ ప్రతినిధుల రాకపై జీవన్ రెడ్డి స్పందించారు.కాంగ్రెస్ పార్టీని వీడొద్దని మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని కోరామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. జగిత్యాలలో జీవన్‌రెడ్డితో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సాకేవత్‌తో కలిసి ఆయన సమావేశమయ్యారు. సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర, 43 ఏళ్ల అనుభవం ఉన్న నాయకుడు జీవన్‌రెడ్డి. ఆయన మాకు తండ్రిలాంటివారు. రాజకీయాల్లో ఆయన సీనియర్ నేత. జీవన్‌రెడ్డిని కొన్ని ఇబ్బందులకు గురయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆయన్ను వదలుకోదలచుకోలేదు. పార్టీ వీడే అంశంలో పునరాలోచన చేయాలని కోరాం అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. జగిత్యాలలో జీవన్ రెడ్డితో పీసీసీ అధ్యక్షులు మహేష్ భేటీ ముగిసింది. పార్టీలో కొనసాగండి, పార్టీని వీడకండి. భవిష్యత్తుపై చర్చిద్దామని పీసీసీ చర్చలు జరిపారు. ఏఐసీసీ నాయకులు సైతం పార్టీలోనే కొనసాగాలని జీవన్ రెడ్డిని కోరారు. భేటీ అనంతరం మహేష్‌గౌడ్ మాట్లాడారు. 'జీవన్ రెడ్డి మా తండ్రి సమానులు. 43 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఆయనది. రాష్ట్రంలో అంతకన్నా సీనియర్ నాయకులు లేరు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొంత ఇబ్బంది పడ్డారు. ఈ వయసులోనూ ఇబ్బంది పడ్డారు. కొన్ని సార్లు రాజకీయంలో అనుకోని నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. జీవన్‌రెడ్డి ఇబ్బందుల్లో ఉన్నారు కాబట్టి నా సూచనల మేరకు మంత్రి శ్రీధర్ బాబు వచ్చారు. నేను కూడా ఈ రోజుల కలిశాను. కాంగ్రెస్‌తో అనుబంధాన్ని తెంచొద్దని, మమ్మల్ని వీడొద్దని వారికి విన్నవించడం జరిగింది. కార్యకర్తల ఒత్తిడి తదితర కారణాల వల్ల వారు ఈ నిర్ణయం తీసుకుంది. వారు పార్టీలోనే ఉండాలని ఏఐసీసీ పట్టుబడుతోంది. నాకు జీవన్‌రెడ్డితో 1986 నుంచి పరిచయం. అప్పటి నుంచి మాకు రాజకీయంగా సలహాలు ఇచ్చారని తెలిపారు. జీవన్ రెడ్డి రాజీనామా చేయరు అనే ఆశతో ఇక్కడి నుంచి వెళు_న్నామని మహేష్‌కుమార్ గౌడ్ చెప్పారు.అయితే వారు ఎలాంటి హామీ ఇవ్వలేక పోయారు. దీంతో ఆయనకు సూచనలు చేసి వెనుదిరిగారు. పార్టీ మారడామా లేదా అన్నది కూడా తన చేతిలో లేదని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి వ్యాఖయానించారు. ఇప్పటికే శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్‌లు ఓమారు జీవన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఇక ఈ భేటీ అనంతరం ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ఈ చర్చలు ఫలించలేదు. జీవన్‌రెడ్డి ఇంటిపై ఉన్న కాంగ్రెస్ ప్లేక్సీని అభిమానులు తొలగించారు.

ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది పరిష్కారం లేని సమస్యగా మారింది.. సమస్యకు పరిష్కారం నా దగ్గర లేదు.. వారి దగ్గర కూడా లేదు. రేపు 10 గంటలకు కార్యకర్తలు అందరు భేటీ అవ్వండి. గార్డెన్‌కి రండి.. రేపు భవిష్యత్తు, పయనం ఎలా ఉంటుందో తెలియదు.. కాంగ్రెస్ పార్టీలో ఉండి స్వపక్షంతో యుద్ధం నేను చేయలేను. నేను నా నిర్ణయం రేపు ప్రకటించబోతున్న.. నా నిర్ణయం దైవ నిర్ణయంగా భావిస్తున్నా.' అని జీవన్‌రెడ్డి తెలిపారు. ఇక కాంగ్రెస్‌కు రేపు జీవన్‌రెడ్డి రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది.

# మిట్టల్ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్రకు వరం

న్యూఢిల్లీ: అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ఏపీ పారిశ్రామిక రంగంలో చారిత్రాత్మక ఘట్టమని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర తలరాతను మార్చనున్న మెగా స్టీల్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఇదని పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్‌గా ఏపీ ప్రాజెక్ట్ రికార్డు సృష్టించనుందని తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. లక్షలాదిమందికి పైగా నిరుద్యోగులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించనుందని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. ఏటా 17 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ ముందుకు సాగనుందని వివరించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఈ ప్రాజెక్ట్ కీలక మైలురాయని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషితో ఈ భారీ ప్రాజెక్ట్ సాకారమైందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఆర్సెలార్ మిట్టల్ – నిప్పన్ స్టీల్ ఇండియా ప్లాంట్ ఇంజిన్‌గా మారనుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.ò

# హైదరాబాద్‌లో భారీ వర్షం



హైదరాబాద్:హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులు, ఉరుములతో వర్షం పడింది. పలు చోట్ల రహదారులపై భారీగా వరద చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలి వంతెనపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మణికొండలో వడగళ్ల వాన కురిసింది. యూసుఫ్‌గూడ, శ్రీకృష్ణనగర్‌లో రహదారులను వాన నీరు ముంచెత్తింది. బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, లిబర్టీ, హిమాయత్ నగర్, లక్డీకాపుల్, కుత్బుల్లాపూర్ తదితర ప్రాంతాల్లో రహదారులపై వాన నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

# గ్యాస్ కొరతపై నిజాలు చెప్పండి

## అసెంబ్లీ గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ ఆందోళన





హైదరాబాద్: రాష్ట్రంలో నెలకొన్న గ్యాస్ కొరతపై బీఆర్ఎస్ సభ్యులు నిరసన తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముందుగా గన్‌పార్క్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ సభ్యులు గ్యాస్ సిలిండర్ల ప్లకార్డులతో నిరసన తెలిపారు. పెరిగిన ధరలపై ఆందోళన వ్యక్తం చేశారు. అవే ప్లకార్డులతో అసెంబ్లీకి బయల్దేరి వెళ్లారు. గ్యాస్ కొరత లేదని చెబుతూనే హోటళ్లు, చిరు వ్యాపారులకు వాణిజ్య సిలిండర్ల సరఫరాను నిలిపివేయడంపై బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్యాస్ కొరత కారణంగా సాధారణ ప్రజానీకంతో పాటు చిరు వ్యాపారులు, హోటల్ వ్యాపారంపై ఆధారపడిన లక్షలాది మంది ఉపాధికి తీవ్ర విఘాతం కలిగిందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి గ్యాస్ సరఫరా సంక్షోభంపై ప్రజలకు నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. యుద్ధం ప్రారంభమయ్యాక ఎల్‌పీజీ సిలిండర్ల కోసం గ్యాస్ ఏజెన్సీల వద్ద చాంతాడంత లైన్లు కనిపిస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. గ్యాస్ కొరత లేదని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు నమ్మబలుకు తోందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం గ్యాస్ కొరత తీవ్రంగా ఉందని చెప్పారు.

రాష్ట్రంలో నెలకొన్న గ్యాస్ కొరతపై బీఆర్ఎస్ సభ్యులు నిరసన తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముందుగా గన్‌పార్క్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ సభ్యులు గ్యాస్ సిలిండర్ల ప్లకార్డులతో నిరసన తెలిపారు. పెరిగిన ధరలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేంద్రం ఆధీనంలో పెట్రోలియం శాఖ ఉందని.. తామేమీ చేయలేమని రాష్ట్ర ప్రభుత్వం అంటోందని కేటీఆర్ అన్నారు. ఫ్యూచర్‌లో గ్యాస్ సిలిండర్ల సైజ్ తగ్గిస్తారనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయిని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సామాన్యులను ఇబ్బంది పెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆంబోతుల కొట్లాటలో లేగలు బలైనట్లుగా సామాన్యుల పరిస్థితి ఉందని అన్నారు. యుద్ధం కారణంగా గ్యాస్ కొరత చర్చనీయాంశంగా మారిందని తెలిపారు. కొరత లేదని కేంద్రం, సప్లయి లేదని రాష్ట్రం ప్రజలను మభ్యపెడుతున్నాయని విమర్శించారు. గ్యాస్ కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## దివ్యాంగులను మోసం చేసిన కాంగ్రెస్

హైదరాబాద్: దాదాపు ఆరున్నర, 7 లక్షల మంది దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ చాలా వాగ్దానాలు ఇచ్చింది. 100 రోజుల్లోనే 6 వేల పెన్షన్ అని చెప్పింది. రూ.6 వేల పెన్షన్ ఇంకా ఎందుకివ్వడం లేదని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్ దివ్యాంగులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీనిచ్చింది. బ్యాక్ లాగ్ పోస్టుల విషయంలో, చదువుల విషయంలో కానీ చాలా చాలా వాగ్దానాలు వారి అభయహస్తం మేనిఫెస్టోలో చాలా వివరంగా ఇచ్చారు. అవన్నీ కూడా మా సోదరుల దగ్గర చాలా వివరంగా వారి ఫోన్లలో, వారి మనసుల్లో ముద్రించుకొని పోయి ఉన్నయి. తెల్లారి లేస్తే శారీరకంగా అవస్థలు పడే దివ్యాంగులు కోరుతున్నది ప్రత్యేకంగా కొత్తగా ఏం లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి.

# పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు



న్యూఢిల్లీ:పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల అంశంపై సమీక్ష నిర్వహించే నేపథ్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. పశ్చిమాసియా అంశంపై పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగించిన విషయం తెలిసిందే. సోమవారం లోక్‌సభలో, ఇవాళ రాజ్యసభలో ఆయన ప్రసంగించారు. ఇరాన్ సంక్షోభం వల్ల ప్రపంచవ్యాప్తంగా దీర్ఘకాలిక ప్రభావం పడే అవకాశాలు ఉన్నట్లు లోక్‌సభలో మోదీ అన్నారు. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ధీటుగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కోవిడ్‌ను ఎదుర్కొన్న రీతిలో రాబోయే రోజులకు సన్నద్ధంగా ఉండాలన్నారు. ఇవాళ రాజ్యసభలో కూడా మోదీ ఈ అంశాలనే ప్రస్తావించారు. అన్ని వనరుల నుంచి గ్యాస్‌ను, క్రూడ్ ఆయిల్‌ను సమీకరించే ప్రయత్నం చేస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. పశ్చిమాసియాలో యుద్ధం వల్ల తీవ్ర ఎనర్జీ సంక్షోభం ఏర్పడిందని, ఆ సంక్షోభాన్ని తట్టుకునే రీతిలో ప్రయత్నాలు జరుగుతున్నట్లు వెల్లడించారు. చర్చలు, దౌత్యం ద్వారా శాంతిని నెలకొల్పాలని భావిస్తున్నామన్నారు. యుద్ధ ఉద్రిక్తతలు తగ్గాలని, హోర్ముజ్ జలసంధిని ఓపెన్ చేయాలని ఆయన కోరారు. శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ఒకవేళ పశ్చిమాసియా పరిస్థితులు సుదీర్ఘ కాలం కొనసాగితే అప్పుడు పరిస్థితులు భయానకంగా ఉంటాయన్నారు. భారత్ వద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నుల రిజర్వ్ ఇంధనం ఉన్నట్లు చెప్పారు. రాబోయే రోజుల ఆ సంఖ్యను 65 లక్షల మెట్రిక్ టన్నులకు చేర్చనున్నట్లు తెలిపారు. ఇంధన నౌకల తయారీ ప్రాజెక్టు కోసం సుమారు 70 వేల కోట్లు కేటాయించినట్లు చెప్పారు.

# పార్లమెంటులో వైసిపికి 11 వనంబర్ గది



న్యూఢిల్లీ: ఢిల్లీలోని పార్లమెంటు భవనంలో గదుల కేటాయింపు వ్యవహారం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, '11' అనే సంఖ్యకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధం ఈ ఘటనతో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. కొత్త పార్లమెంటు భవనంలో ఆయా పార్టీల బలాబలాలను చూసి స్పీకర్ కార్యాలయం గదులను కేటాయిస్తుంది. అయితే వైసీపీ ఎంపీలకు కేటాయించిన గది నంబర్ వారిని తీవ్ర కలవరానికి గురిచేసింది. స్పీకర్ కార్యాలయం మొదట వైసీపీకి మొదటి అంతస్తులో 11వ నంబర్ గదిని కేటాయించింది. ఈ నంబర్ చూడగానే వైసీపీ ఎంపీలు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ కేవలం 11 స్థానాలకే పరిమితమైంది. సోషల్ మీడియాలో నెటిజన్లు వైసీపీని '11' అంటూ ఎద్దేవా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు పార్లమెంటులో కూడా అదే నంబర్ రావడం ఫ్యాన్ పార్టీ నేతలను విస్మయానికి గురిచేసింది. తమకు ఇచ్చిన గది నంబర్ మార్చాలని కోరుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ ఎంపీలు హుటాహుటిన స్పీకర్‌ను కలిశారు. 11వ నంబర్ గదిని ఎందుకు వద్దంటున్నారని స్పీకర్ ప్రశ్నించగా.. ఆ నంబర్ తమకు కలిసి రావడం లేదని, ఏపీలో తమ పార్టీ గెలిచిన సీట్ల సంఖ్య కూడా అదే కావడంతో అందరూ హేళన చేస్తున్నారని ఫ్యాన్ పార్టీ నేతలు వివరించారు. ఆ పార్టీ ఎంపీల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న స్పీకర్, వారికి 12వ నంబర్ గదిని కేటాయించారు. దీంతో వైసీపీ నేతలు ఊపిరి పీల్చుకున్నారు. రాజకీయాల్లో సంఖ్యాశాస్త్రం సెంటిమెంట్లకు ఎంత ప్రాధాన్యం ఉంటుందో ఈ ఘటన నిరూపిస్తోంది. ఒకప్పుడు 151 సీట్లతో రికార్డు సృష్టించిన పార్టీ,

ఇప్పుడు '11' అనే అంకెను చూసి భయపడటం రాజకీయ విచిత్రమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి పార్లమెంటు మొదటి అంతస్తులో 9వ నంబర్ గదిని కేటాయించారు. కూటమి ప్రభుత్వంలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తోండటంతో, ప్రధానమైన గదుల్లో ఒకటి వారికి దక్కింది.

## ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే ప్రభుత్వ స్థలాల్లో ఎర్రజెండాలతో పేదల గుడిసెలు వేస్తాం..

**ఉత్తేజిత ఆత్మకూరు కొత్తపల్లె**



ఇళ్ల తాళాలు ఇస్తాననే మాట ఏమైంది.. సీపీఐ.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు తక్షణమే ఇవ్వాలని లేనిపక్షంలో ప్రభుత్వ స్థలాల్లో ఎర్రజెండాలతో గుడిసెలు నిర్మించుకుంటామని, పేదలకు గూడు పట్ల కక్షపూరితంగా వ్యవహరించడం తగదని ఇల్లు నిర్మించి తాళాలు ఇస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని డిమాండ్ చేశారు.ఆహామీ ఏమైంది అని ప్రజలకు తెలపాలని సిపిఐ మండల కార్యదర్శి కేత్. వెంకట్ శివుడు యాదవ్ గారు అన్నారు.. మంగళవారం ఇళ్ల స్థలాల సాధనకై రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సిపిఐ ఆధ్వర్యంలో కొత్తపల్లె తాహసిల్దార్ కార్యాలయం వద్ద ఆర్ఐ అరుణ మేడం గారికి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని భూమిలేని నిరుపేదలకు సాగు భూమి పంపిణీ చేయాలని జీవో ఎంఎస్ నెంబర్ :-23 సడదించాలని భూ మాఫియాని అరికట్టాలని అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డులు పింఛన్లు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని మరియు కొత్తపల్లె మండలం ప్రతి గ్రామంలో స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు అమలు చేయాలి ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాలెం. నాగిరెడ్డి, భీమ లింగం, ఓబులేసు, లింగమయ్య, అంజి, గోవిందు,వెంకట్ లింగం, వెంకటేశ్వర్లు, మహేష్, లింగస్వామి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగిపై దాడి హేయమైన చర్య.. కఠినంగా శిక్షించాలని వీఆర్వో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తిరుపతి డివిజన్ అధ్యక్షులు జి. చెంగల్రాయులు....

**రేణిగుంట ఉత్తేజిత మార్చి 24.**

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిపై జరిగిన భౌతిక దాడిని వీఆర్వో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు తిరుపతి డివిజన్ అధ్యక్షులు జి. చెంగల్రాయులు తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలు అత్యంత విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

తిరుపతి మున్సిపల్ పరిధిలోని 25/1 వార్డు, ప్రకాశం రోడ్డు సచివాలయంలో అడ్మిన్ సెక్రటరీగా పనిచేస్తున్న నాగార్జున, తన విధి నిర్వహణలో భాగంగా పన్ను చెల్లించాలని కోరినందుకు ఆయనపై దాడి జరిగింది. సీఎన్ ప్రింటర్స్ యజమాని వసంత కుమార్ మరియు అతని నలుగురు మిత్రులు కలిసి నాగార్జునపై తీవ్రంగా దాడి చేసి, గాయపరిచారు. ప్రభుత్వ పనులు చేస్తున్న ఉద్యోగిపై దాడి చేయడం అంటే ప్రభుత్వంపై దాడి చేయడమేనని చెంగల్రాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు అధికారులకు ఈ క్రింది విజ్ఞప్తులు చేశారు.

నిందితులైన వసంత కుమార్ మరియు అతని అనుచరులపై తక్షణమే కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలి.

తిరుపతి మున్సిపల్ కమిషనర్, తిరుపతి ఎస్పీ మరియు జిల్లా కలెక్టర్ ఈ ఘటనపై ప్రత్యేక శ్రద్ధ వహించి బాధితుడికి న్యాయం చేయాలి.



ప్రభుత్వ ఉద్యోగులు క్షేత్రస్థాయిలో ధైర్యంగా పనిచేసే వాతావరణం కల్పించాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ ఉద్యోగి ధైర్యంగా విధి నిర్వహణ చేసే రోజులు కరువయ్యాయి. పన్నులు వసూలు చేయడం ప్రభుత్వ బాధ్యత, దానిని నిర్వర్తిస్తున్న ఉద్యోగిపై దాడి చేయడం సమాజానికి చేటు. ఇలాంటి ఉన్మాద చర్యలను సహించేది లేదు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు,ఇతర ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

## ఇంటి స్థలాలు ఇవ్వండి..

**లేదా అద్దె చెల్లించండి.... రేణిగుంట తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ధర్నా.....**

**రేణిగుంట ఉత్తేజిత మార్చి 24.**



కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలు మంజూరు ఇంటి నిర్మాణం కై ఐదు లక్షల రూపాయలు రుణాలు ఇవ్వాలని లేని పక్షంలో ఇంటి స్థలం ఇచ్చేంతవరకు బాడుగదారులకు ఇంటి బాడుగ ప్రభుత్వమే చెల్లించాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా రేణిగుంట తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వై యస్ మణి అధ్యక్షతన ధర్నా కార్యక్రమం జరిగినది ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు డి రజాక్ వి కార్తీక్ మరియు భాను తరుణ్ దాము తదితరులు పాల్గొన్నారు

# దేవరలో అపశృతి

**ఉదయం న్యూస్ సి. బెలగల్ మార్చి 24**

మండల పరిధిలోని కంబదహాళ్ గ్రామంలో శ్రీ సుంకుల పరమేశ్వరి దేవరలో అపశృతి జరిగింది. గ్రామ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్న వేళ్ల మంగళవారం సాయంత్రం 7 గంటల సమయంలో గ్రామానికి చెందిన కురువ శివ 28 సం, గుండెపోటుకు గురై అకస్మికంగా మృతి చెందారు. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన కురువ గువ్వల ఈరన్న, నాగమ్మల మూడవ సంతానం శివ. మృతునికి 8 సంవత్సరాల క్రితం కోసిగి మండలం సాతనూరు గ్రామానికి చెందిన మల్లేశ్వరి తో వివాహం జరిగింది. మృతుడు మంగళవారం గ్రామంలో జరుగుతున్న సుంకుల పరమేశ్వరి దేవర లో పాల్గొని సాయంత్రం బంధువుల సమక్షంలో మంచి చెడులు మాట్లాడు కొనిచుండగా అకస్మాత్తుగా ఒక్కసారి గుండెపోటుకు గురై కుప్పకూలాడు. గమనించిన కుటుంబ సభ్యులు ప్రథమ చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించే లోపే మృతిచెందాడు. మృతునికి భార్యతోపాటు ఒక కుమారుడు ఒక కూతురు ఉన్నారు. దీంతో గ్రామంలో జరుగుతున్న దేవరలో వ్యక్తి ఆకస్మికంగా మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలో అలముకున్నాయి.

## సీట్లు పెరిగితే రాజకీయ పార్టీలకు పండగే !

రాజకీయ పార్టీలు కోరుకున్నట్లుగానేడిలీమిటేషన్‌కు రంగం సిద్ధం అవుతోంది. దీంతో పార్లమెంట్ సీట్లు, అసెంబ్లీ సీట్లు పెరగడం ద్వారా రాజకీయ పార్టీలకు బహుళ ప్రయోజనం కలుగనుంది. ఆయా పార్టీలకు మరికొందరు ఎంపిలు, ఎమ్మెల్యేలు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే పునర్విభజన జరితే బాగా ఆనందించేది రాజకీయ పార్టీలు తప్ప ప్రజలు కాదు. ఈ విభజన ద్వారా సీట్లు పెకిగితే ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రాజకీయ నాయకుల్లో రిజర్వేషన్లు పెట్టాలి. గతంలో ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన వారు మరోమారు ఆ పదవులకు అనర్హులుగా ప్రకటించాలి. ఈ బిల్లులో అలాటి ప్రతిపాదన ఏదైనా పెడితే మంచిది. కేవలం రెండు టర్మ్‌లే పదవి అన్న రూల్ రావాలి. కానీ ఈ చట్టం తెస్తున్నవారు, తేవాలని కోరుకుంటున్న వారంతా పదవులకు అతుక్కుపోయిన వారే. అందువల్ల ఇప్పట్లో ఇది సాధ్యం కాదు. ఎంపిలు, ఎమ్మెల్యేలు పెరిగితే దేశం మీద మరింత ఆర్థిక భారం పడనుంది. వారి జీతభత్యాలు, పెన్షన్లు తడిసి మోపెడు అవుతాయి. ఇదంతా ప్రజలు కట్టే పన్నులనుంచే చెల్లిస్తారు. కనీసం ప్రజాప్రతినిధులకు జీతభత్యాలు, పెన్షన్లు లేకుండా చేసినా మంచిదే. రెండేసి పెనషన్లు ముందుగా ఎత్తేయాలి. అదికూడా చేస్తారని అనుకోవడానికి లేదు. దేశం ఏమయినా ఫర్వాలేదు..వీరికి జీతాలు, పెన్షన్లు రావాల్సిందే. అయితే మహిళా రిజర్వేషన్ల వల్ల వారి సీట్లు పెరగడం, వారి ప్ఆరతినిధ్యం పెరగడం ఒక్కటే ఆనందించదగ్గ విషయం. ఇకపోతే దేశంలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనను 2011 జనాభా లెక్కల ఆధారంగా జరిపించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే.. లోక్‌సభలో, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం కోటా కల్పించే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని కూడా 2011 జనాభా లెక్కల ఆధారంగా అమలు చేసేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లోనే ఈ మేరకు రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ఈ బిల్లుల ఆమోదం కోసం శని, ఆదివారాలు కూడా పార్లమెంట్ సమావేశాలు జరిపించాలని, అవసరమైతే సమావేశాలను ఏప్రిల్ 2 నుంచి మరో వారం వరకు పొడిగించాలని ప్రభుత్వం భావిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపును వ్యతిరేకించడంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీని ప్రకారం ప్రతి రాష్ట్రంలోనూ ఇప్పుడున్న నియోజకవర్గాల్లో 50 శాతం అదనంగా నియోజకవర్గాలు చేరే అవకాశాలున్నాయి. ఫలితంగా లోక్‌సభ సభ్యుల సంఖ్య 816కు చేరే అవకాశం ఉంది. 816 సీట్లయితే.. అందులో 273 సీట్లు మహిళలకు రిజర్వు అవుతాయి. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. తెలంగాణలో లోక్‌సభ సీట్లు 25 లేదా 26కు, అసెంబ్లీ సీట్లు 178 లేదా 179కి పెరిగే అవకాశాలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఉన్న 25 నుంచి 37-38కి, అసెంబ్లీ సీట్లు 262-263కు పెరగొచ్చు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దీనిపై తెలుగుదేశం, బిజూ జనతాదళ్, వైసీపీ, శివసేన (యూబీటీ), మజ్లిస్ తదితర పార్టీలతో చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో డిలిమిటేషన్ కూడా ఉంది. తెలుగు రాష్ట్రాల రాజకీయ నేతలు ఎంతో కాలంగా డీలిమిటేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజన, సీట్ల పెంపు అన్నీ కూడా 2029 సాధారణ ఎన్నికల నుండి అమలులోకి రానున్నాయి. ఈ పరిణామంతో ఇరు రాష్ట్రాల్లోని ప్రధాన రాజకీయ పార్టీల్లో నూతనోత్సాహం నెలకొంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అప్పుడే లెక్కలు వేసుకుంటున్నారు. నాయకులు కూడా ఇప్పటి నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటారు. బిజెపి కూడా యా రాష్ట్రాల్లో సీట్లు పెరగాలని, తమ ప్రాతినిధ్యం కూడా పెరగాలని కోరుకుంటోంది. ఇటీవల ఢిల్లీలో కేంద్ర మంత్రులు అమిత్ షా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘవాల్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా లోక్‌సభ మరియు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను 50 శాతం మేర పెంచాలని కేంద్రం భావిస్తోంది. దీనికి సంబంధించిన బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టేలా పావులు కదుపుతోంది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా లోక్‌సభ స్థానాలు 543 నుండి 816కి పెరుగుతాయి. అన్ని రాష్ట్రాల్లోని మొత్తం అసెంబ్లీ స్థానాలు 4,123 నుండి 6,185కి చేరుతాయి. ఇకప ఎపిలో ప్రస్తుతం ఉన్న 175 నుండి 263కి పెరుగుతాయి.ప్రస్తుతం ఉన్న 25 ఎంపి స్థానాలు 38కి పెరుగుతాయి. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 119 నుండి 179కి పెరుగుతాయి.

లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఉన్న 17 నుండి 26కి పెరుగుతాయి. నియోజకవర్గాల పునర్విభజనకు 2011 లేదా 2027 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకునే అవకాశం ఉంది. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశవ్యాప్తంగా జనగణన ప్రక్రియ పూర్తి కానుంది. ఆ నివేదిక రాగానే పునర్విభజన పనులను వేగవంతం చేయాలని అధికారులు భావిస్తున్నారు. సాధారణంగా జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల పెంపులో అన్యాయం జరుగుతుందనే ఆందోళన ఉంది. అయితే, అన్ని రాష్ట్రాల్లోనూ సమానంగా 50 శాతం సీట్లు పెంచడం ద్వారా ఈ వ్యత్యాసాన్ని తగ్గించవచ్చని కేంద్రం అంచనా వేస్తోంది. ఈ ప్రతిపాదనపై ప్రతిపక్ష కాంగ్రెస్ మరియు ఇతర మిత్రపక్షాల స్పందన ఎలా ఉంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## శివపురం గూడెంలో ప్రమాదం

**ఉత్తేజిత ఆత్మకూరు**



నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం శివపురం గూడెం లో కరెంటు హెల్పర్ షేక్ ఇబ్రహీం కరెంటు లైన్ పోయింది అంటూ కరెంటు పోల్ ఎక్కి లైన్ బిగిస్తుండగా, ఒక్కసారిగా కరెంటు రావడంతో కరెంటు షాక్ తగిలి, ఒకసారి గా కరెంటు పోల్ పైనుంచి మంటలతో కిందికి పడిపోయాడు, అక్కడే ఉన్న చెంచు గిరిజనులు, అతని చూసి, అక్కడ ఎటువంటి వాహనాలు, లేకపోవడంతో వెంటనే వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు, 108 కు ఫోన్ చేసి ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి, తీసుకువెళ్లారు,

## క్షయవ్యాధి లక్షణాలు గమనించండి.. వెంటనే చికిత్సతో పూర్తిగా నయం..



**నందికొట్కూరు. ఉత్తేజిత ప్రతినిధి మార్చి24**

నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ అనిల్ సాగర్ మాట్లాడుతూ క్షయవ్యాధి (టిబి) లక్షణాలను ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

దగ్గు రెండు వారాలకుపైగా కొనసాగడం, జ్వరం, బరువు తగ్గడం, రాత్రివేళల్లో చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తే అవి టిబి సూచనలు కావచ్చని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా పరీక్షలు చేయించుకుని చికిత్స ప్రారంభిస్తే క్షయవ్యాధి పూర్తిగా నయం



అవుతుందని చెప్పారు.ప్రభుత్వం టిబి రోగులకు ఉచిత పరీక్షలు, మందులు అందిస్తున్నందున ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. రోగులు డాక్టర్లు సూచించిన విధంగా పూర్తి కోర్స్ మందులు వాడాలని, మధ్యలో ఆపకూడదని హెచ్చరించారు. సమాజంలో టిబిపై అపోహలు తొలగించి, అవగాహన పెంపొందించడం ద్వారా ఈ వ్యాధిని నిర్మూలించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## బురాన్ దొడ్డి గ్రామంలో రైతన్నా మీకోసం

**ఉత్తేజిత న్యూస్ మార్చి 24 సి.బెళగల్**



మండల పరిధిలోని బురాన్ దొడ్డి గ్రామం నందు మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ రైతన్న మీకోసం అనే కార్యక్రమాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో రైతులతో మాట్లాడుతూ మూడవ విడత పిఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ సంబంధించి నేరుగా రైతుల అకౌంట్లో ?6000 చొప్పున తమ ఖాతాలోకి జమ అయ్యాయని తెలియజేశారు. బురాన్ దొడ్డి గ్రామంలో మూడో విడత కింద 1185 మంది రైతులు లబ్ధిదారులకు 71 లక్షల పదివేల రూపాయలు జమ అయ్యాయని తెలియజేశారు. ముఖ్యంగా ఈ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశం గౌరవనీయుల ముఖ్యమంత్రివర్యులు ఆంధ్రప్రదేశ్ ని స్వర్ణాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దడంలో వ్యవసాయ శాఖ దేశంలోని అగ్రగామిగా నిలబట్టే దిశగా ముందుకు సాగుతున్నామని ప్రతి రైతులు ఆధునిక సాంకేతిక, టెక్నాలజీని ఉపయోగించుకొని పంటలు సాగు చేసుకోవాలని తెలియజేశారు. ముఖ్యంగా నీటి భద్రత మరియు డిమాండ్ ఆధారిత పంటలను రైతులు సాగు చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా అగ్రిటెక్ సాంకేతికతో వ్యవసాయ రంగంలో డ్రోన్ మరియు రోబోటిక్స్ ద్వారా పంటల్లో వచ్చేటువంటి చీడపీడలను గుర్తించడానికి ఏఐ ఆధారిత పెస్ట్ సర్వేలెన్సును వినియోగించుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా రైతులు పండించినటువంటి పంటలకు పంట ఉత్పత్తికి ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ఆదాయం పెరగాలి అని తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ద్వారా రైతు పండించినటువంటి పంటలకు మద్దతు ధర ద్వారా పంటను కొనుగోలు చేయడం జరుగుతుందని తెలియజేశారు.ముఖ్యంగా రైతులకు వ్యవసాయ అధికారి రాబోయే ఖరీఫ్ సీజన్లో ఎక్కువ నీటిని వినియోగించకుండా వర్షాధారం పై ఆధారపడి పంటలను పండించుకోవాలన్నారు వాతావరణ పరిస్థితులను బట్టి ఎల్ని నో ప్రభావం మన దేశంపై రాష్ట్రంపై చూపుతుందని రైతులు దీనిని గమనించుకొని పంటలు సాగు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ వ్యవసాయ సిబ్బంది సాయి తేజ ఎంపిఈఓ వెంకటేశ్వర్లు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు హిమ బిందు రైతు సోదరులు పాల్గొన్నారు.

## తర్తూరు రంగనాథ స్వామి రథోత్సవం -- శ్రీరామనవమి వేడుకలకు ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు ఆహ్వానం



**నందికొట్కూరు ఉత్తేజిత.ప్రతినిధి. మార్చి 24**

నందికొట్కూరు, మార్చి 24:నందికొట్కూరు నియోజకవర్గంలోని జూపాడు బంగ్లా మండల పరిధిలో తుడిచేర్ల, కనకయ్యకొట్టాల గ్రామాల ప్రజలు సంయుక్తంగా నిర్వహించనున్న శ్రీరామనవమి ఉత్సవాలు మరియు తర్తూరు గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ రంగనాథ స్వామి రథోత్సవ తిరుణాలకు స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే గిత్త జయసూర్యను ఆహ్వానించారు.

ఈ సందర్భంగా టిడిపి నాయకులు, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో రమణారెడ్డి, నారాయణరెడ్డి, దొరబాబు రెడ్డి, కడియం పుల్లన్న యాదవ్, కాగుల శంకర్ యాదవ్, కొట్టు పుల్లయ్య, మహంకాళి గురువయ్య, జంపాల నారాయణ, కొత్తపేట నారాయణ తదితరులు కలిసి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామ ప్రజలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## నీరు పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి సిపిఐ ధర్నా




**బేతంచెర్ల : ఉత్తేజిత ప్రతిని**

: అర్హులైన నీరు పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్,డిమాండ్ చేశారు.పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలోధర్నా నిర్వహించారు.గ్రామీణ ప్రాంతాలలోమూడు సెంట్లు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ5 లక్షలు ఇవ్వాలని కోరారు.అనంతరం తాసిల్దార్ నాగమణి,కి వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో పూర్తి విఫ్లమైందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇచ్చేంతవరకు పోరాడుతామన్నారు.ఈ కార్యక్రమంలోదస్తగిరి, ఎర్రగుడి రాముడు,ఉదయ్,భాస్కర్,గోపి,విష్ణు, బుజ్జి,తదితరులు పాల్గొన్నారు.

# మ్యుటేషన్, 22 ఏ, రీ--సర్వే, కోర్టు కేసులు, రెవెన్యూ, , పి జి ఆర్ ఎస్ క్యాస్ట్ వెరిఫికేషన్ ఐ వి ఆర్ ఎస్ లపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరతగతిన పరిష్కరం చూపాలి...

## రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి...

జిల్లా కలెక్టర్. డా ఎస్. వెంకటేశ్వర్...

**తిరుపతి స్టాఫ్ ఉత్తేజిత మార్చి 24:**




మ్యుటేషన్, రెవెన్యూ, 22 ఏ, రిసర్వే పి జి ఆర్ ఎస్, ఐ వి ఆర్ ఎస్ క్యాస్ట్ వెరిఫికేషన్, రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులు తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు లతో కలసి వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేసి త్వరతగతిన పరిష్కరం చూపాలని జిల్లా కలెక్టర్. డా ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు.

మంగళవారం స్థానిక కలెక్టరేట్ మిని కాన్ఫిరెన్స్ హాలు నందు వర్చువల్ గా జిల్లా లోని అందరూ ఆర్డీఓలు, తహసీల్దార్లు సంబంధిత అధికారులతో మ్యుటేషన్,22 ఏ, రీ--సర్వే, కోర్టు కేసులు, రెవెన్యూ, పి జి ఆర్ ఎస్, ఐ వి ఆర్ ఎస్ రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులు తదితర అంశాలపై దిశా నిర్దేశం చేస్తూ బాధ్యతాయుతంగా అందరూ కలసి సమన్వయముతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో లబ్ధిదారులకు సంబంధించిన మ్యుటేషన్,22 ఏ, రీ--సర్వే రెవెన్యూ, ఇతర రెవెన్యూ సేవలు, పి జి ఆర్ ఎస్, ఐ వి ఆర్ ఎస్

క్యాస్ట్ వెరిఫికేషన్ తదితర అంశాలపై ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో జిల్లాలోని అందరూ ఆర్డీఓలు, తహసీల్దార్లు పూర్తిస్థాయిలో బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలవ్వాలంటే రెవెన్యూ అధికారుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగితే అది ప్రభుత్వంపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.మ్యుటేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని భూముల మ్యుటేషన్, పట్టాదారు పాస్‌బుక్ సవరణ, రికార్డుల నవీకరణ అంశాల్లో నిర్లక్ష్యం వహించకుండా నిర్ణీత గడువు లోపల పరిష్కారం చూపాలన్నారు. అలాగే పెండింగ్ మ్యుటేషన్ దరఖాస్తులను మండల స్థాయిలో ప్రత్యేక సమీక్షల ద్వారా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

రీ--సర్వే రెవెన్యూ అంశాలపై స్పష్టత

రీ--సర్వే కారణంగా ఏర్పడుతున్న భూసరిహద్దుల సమస్యలు, రికార్డుల వ్యత్యాసాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలన్నారు.

రీ--సర్వే రెవెన్యూ కేసుల్లో ఫిర్యాదులు రాకుండా ముందస్తుగా పరిశీలన చేసి, రైతులు మరియు భూస్వాములకు న్యాయం చేయాలని ఆదేశించారు.

పట్టాదారు పాస్‌పుస్తకాలను సంబంధిత పట్టాదారులకే మాత్రమే అందించాలని స్పష్టంగా ఆదేశించారు.

పట్టాదారుల కుటుంబ సభ్యులకు గానీ, బంధువులకు గానీ లేదా ఇతర వ్యక్తులకు గానీ ఎట్టి పరిస్థితుల్లోనూ పాస్‌పుస్తకాలు ఇవ్వరాదని తెలిపారు.

పాస్‌పుస్తకాల పంపిణీ సమయంలో సంబంధిత వ్యక్తి స్వయంగా హాజరుకావడం, గుర్తింపు పత్రాలు పరిశీలించడం,రికార్డుల సరిపోలిక నిర్ధారించుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు.

ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన జరిగినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

పాస్‌పుస్తకాల దుర్వినియోగం, అవకతవకలకు తావు లేకుండా పారదర్శకతతో పంపిణీ జరగాలని స్పష్టం చేశారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారశీ చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని, తప్పుడు ఎండార్స్మెంట్ ఇవ్వరాదని ఆదేశించారు.

## నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సర్పంచులకు సన్మాన కార్యక్రమం

మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఆర్.రామాంజనమ్మ.

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



మండల కేంద్రమైన తుగ్గలిలో గల స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గ్రామ సర్పంచులకు బుధవారం రోజున ఉదయం 11 గంటలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తుగ్గలి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఆర్.రామాంజనమ్మ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు సంబంధించిన సర్పంచుల పదవీకాలం మరికొద్ది రోజులలో పూర్తవుతున్న సందర్భంగా వారు నిలిచి గెలిచి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ మండల పరిధిలోని గల 23 గ్రామాల సర్పంచులకు తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్,డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీహరి,మారుతి ప్రసాద్ మరియు పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు.కావున ఈ సన్మాన కార్యక్రమానికి మండల పరిధిలోని గల అన్ని గ్రామాల సర్పంచులు పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లు తప్పక హాజరు కావాలని ఎంపీపీ రామాంజనమ్మ తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం: తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.

**తిరుపతి స్టాప్ ఉత్తేజిత మార్చి 24.**




తిరుపతిలోని తెలుగుదేశం పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.2019 నుండి 2024 వరకు గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఎంతో వెనకబడిందని, అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా, వారు స్వార్థ రాజకీయాలకు పాల్పడ్డారని తెలిపారు.మన యువనేత నారా లోకేష్ గారు నిరుద్యోగ యువత కోసం ఉగాది కానుకగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం, వేలాది ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రకటించడం శు భపరిణామమన్నారు.తిరుమల పవిత్రతను కాపాడటంలో మరియు భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో గత ప్రభుత్వం విఫలమైందని ఎద్దేవా చేశారు.కూటమి ప్రభుత్వంలో తిరుమలను ప్రపంచస్థాయి పుణ్యక్షేత్రంగా మరింతగా తీర్చిదిద్దుతుందని ధీమా వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వ హయాంలో అనేక కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయని, తద్వారా నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలంతా కూటమి ప్రభుత్వం వైపు ఉన్నారని, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, సీనియర్ నాయకులు దేవనారాయణ రెడ్డి, ఊట్ల సురేంద్ర ,పుష్పవతి, బి జీ కె యాదవ్, పార్లమెంట్ కమిటీ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధం ఆగినట్లేనా...?

ఇరాన్, ఇజ్రాయిల్, మరియు యునైటెడ్ స్టేట్స్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు ప్రపంచవ్యాప్తంగా జాగ్రత్తతో కూడిన ఆశావాదాన్ని రేకెత్తించాయి. కొన్ని రోజులుగా కొనసాగుతున్న సైనిక చర్యలు, విస్తృత ప్రాంతీయ యుద్ధం జరిగే అవకాశాలపై ఉన్న భయాల మధ్య, శత్రుత్వ చర్యలకు విరామం లభించే సూచనలు కనిపించడం ప్రారంభమైంది. ఇరాన్‌పై దాడులను ఐదు రోజుల పాటు నిలిపివేస్తామని అమెరికా అధ్యక్షుడు చేసిన ప్రకటనకు, తెహ్రాన్ నుంచి సానుకూల సంకేతాలు రావడంతో, ఈ ఘర్షణ తాత్కాలికంగా లేదా శాశ్వతంగా ముగిసే దిశగా వెళ్తుందేమోననే అంచనాలు పెరుగుతున్నాయి.జియోపాలిటికల్ పరిణామాలకు అత్యంత సున్నితంగా స్పందించే ఆర్థిక మార్కెట్లు కూడా వెంటనే స్పందించాయి. ప్రపంచ స్టాక్ సూచీలు ఎగబాకాయి, పెట్టుబడిదారుల్లో ఊరటనూ, నూతన నమ్మకాన్నీ ప్రతిబింబించాయి. చమురు సరఫరాలు దెబ్బతినే ప్రమాదం, మధ్యప్రాచ్యం అస్థిరత, గ్లోబల్ ఆర్థిక వ్యవస్థపై దెబ్బ వంటి భయాలు తగ్గుతాయనే భావన మార్కెట్లలో ఉత్సాహాన్ని నింపింది. చమురు ధరలు స్థిరపడే సూచనలు కనిపిస్తున్నాయి, రిస్క్ ఆస్తుల్లో మళ్లీ పెట్టుబడులు పెరుగుతున్నాయి.అయితే ఈ ఆశావాదం వెనుక ఆందోళనల పొర దాగి ఉంది. నిజంగా యుద్ధం ముగిసిందా? లేక ఇది మరింత దీర్ఘకాలిక ఘర్షణలో ఒక చిన్న విరామమా? చరిత్ర చూస్తే, ఇలాంటి అస్థిర ప్రాంతాల్లో కాల్పుల విరమణలు చాలా సార్లు తాత్కాలిక వ్యూహాత్మక విరామాలుగానే మిగిలిపోయాయి. స్పష్టమైన ఒప్పందాలు, నిర్ధారిత హామీలు, దీర్ఘకాలిక దౌత్య ప్రణాళికలు లేకపోవడం పరిస్థితి ఇంకా నాజూకుగా ఉన్నదనే సంకేతం ఇస్తోంది.ఇదే సమయంలో, ఈ యుద్ధ పరిస్థితిని ఉపయోగించుకుని స్టాక్ మార్కెట్‌లో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందనే ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. కొంతమంది పెట్టుబడిదారులు సైనిక చర్యల సమయం, దౌత్య సంకేతాలపై ముందస్తు సమాచారం పొందించి భారీ లాభాలు పొందినట్టు వార్తలు వెలువడుతున్నాయి. ఇవి నిజమైతే, మార్కెట్




నైతిక విలువలను దెబ్బతీసే చర్యలే కాకుండా, చట్టపరంగా కూడా తీవ్రమైన నేరాలుగా పరిగణించబడాలి. మానవ ప్రాణ నష్టాన్ని కలిగించే యుద్ధాన్ని లాభాల కోసం ఉపయోగించడం ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించలేనిది.ఈ ఆరోపణలను నియంత్రణ సంస్థలు అత్యంత గంభీరంగా తీసుకోవాలి. పారదర్శక విచారణలు జరిపి, మార్కెట్లు న్యాయంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలి. సంక్షోభాలను వ్యక్తిగత లాభాల కోసం వాడుకునే వారిపై కఠిన చర్యలు అవసరం. జియోపాలిటిక్స్ మరియు ఆర్థిక మార్కెట్ల మధ్య సంబంధం కొత్తది కాదు, కానీ ఇలాంటి సున్నిత సమయంలో సమాచారం దుర్వినియోగం ఒక ప్రమాదకర దారిని చూపిస్తుంది.విస్తృత దృక్పథంలో చూస్తే, ప్రస్తుత పరిస్థితి దౌత్యం మరియు నిరోధం మధ్య సున్నితమైన సమతుల్యతను గుర్తుచేస్తోంది. ఉద్రిక్తతలు తగ్గుతున్నాయి అనిపించినా, దీర్ఘకాలిక శాంతి కోసం నిరంతర చర్చలు, స్పష్టమైన చర్యలు అవసరం. తాత్కాలిక

విరామాలు మూల సమస్యలను పరిష్కరించలేవు. పెట్టుబడిదారులు, విధాన నిర్ణేతలు, మరియు ప్రపంచ ప్రజలందరికీ ఇది జాగ్రత్తతో కూడిన ఆశావాదం అవసరమైన సమయం. మార్కెట్లు శాంతి సంకేతాలను సంబరంగా స్వాగతిస్తున్నప్పటికీ, నిజమైన స్థిరత్వం నిరంతర నియంత్రణ, పారదర్శక కమ్యూనికేషన్, మరియు నిజమైన పరిష్కార ప్రయత్నాలపై ఆధారపడి ఉంటుంది.ముగింపుగా చెప్పాలంటే, ప్రస్తుతం కనిపిస్తున్న సంకేతాలు తక్షణ ఘర్షణ ముగిసే అవకాశాన్ని సూచిస్తున్నప్పటికీ, యుద్ధం పూర్తిగా ముగిసిందని చెప్పడం త్వరపడిన నిర్ణయమే అవుతుంది. వచ్చే రోజులు ఇది నిజమైన మలుపా? లేక కొనసాగుతున్న ఘర్షణలో ఒక చిన్న విరామమా? అన్నది తేల్చబోతున్నాయి.

## సోషియల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ హరీష్ కు డాక్టర్ అంబేద్కర్ చిత్రపటం బహుకరణ: స్టార్ కృష్ణ!....

**రేణిగుంట ఉత్తేజిత మార్చి 24.**



ఇటీవల సోషియల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన హరీష్ ను కలెక్టర్ కార్యాలయంలోనీ వారి ఛాంబర్ నందు మర్యాద పూర్వకంగా కలసి బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి చిత్ర పటాన్ని బహుకరించి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అంబేద్కర్ స్టార్ కృష్ణ మరియు కార్యదర్శి డాక్టర్ గోపి మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ జయంతిని ప్రభుత్వమే అధికారకంగా నిర్వహిస్తున్నందున ఈ పర్యాయం మరింత ఘనంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. అదేవిధంగా డాక్టర్ అంబేద్కర్ పార్క్ కు సంబంధించి కూడా పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగింది. డిప్యూటీ డైరెక్టర్ హరీష్ సానుకూలంగా స్పందించి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన్ చైర్మన్ డాక్టర్ పరమశివన్, ఈ. సి.మెంబర్ గిరి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## క్షయ రహిత సమాజమే లక్ష్యం..

ఉచిత వైద్య పరీక్షలు, మందులను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ చక్రపాణి. పిలుపు..



**రేణిగుంట ఉత్తేజిత మార్చి 24.**

రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆధ్వర్యంలో రేణిగుంటలోని ఒడ్డిమిట్టలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా క్షయ వ్యాధి నివారణపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలతో కలిసి ప్రదర్శన నిర్వహించారు. డాక్టర్ చక్రపాణి ఈ సందర్భంగా మాట్లాడుతూ రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి సంవత్సరం మార్చి 24వ తేదీన ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం జరుపుకుంటామని, వ్యాధిపై ప్రజలలో అవగాహన పెంచడం, వ్యాధిని నిర్మూలించడం మరియు సరైన చికిత్స గురించి ప్రజల్లో చైతన్యం తీసుకురావడం దీని ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.వ్యాధిని సరైన సమయంలో గుర్తిస్తే, క్షయ వ్యాధికి ఉచితంగా, పూర్తిగా నయం చేయగల చికిత్స అందుబాటులో ఉందని, లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని తెలిపారు. క్షయ వ్యాధి అనేది సూక్ష్మజీవుల వల్ల కలిగే అంటువ్యాధి. ఇది ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతుంది, కానీ శరీరంలోని ఇతర భాగాలకు కూడా వ్యాపించవచ్చు. క్షయ వ్యాధి గాలి ద్వారా, తుమ్మినప్పుడు లేదా దగ్గినప్పుడు వ్యాపిస్తుంది. కానీ దీనికి భయపడాల్సిన అవసరం లేదు.?వ్యాధి సోకిన వ్యక్తి ఇతరులకు వ్యాప్తి చెందకుండా ముఖానికి అడ్డుగా వస్త్రాన్ని ధరించాలి. మన దేశంలో, ప్రభుత్వ పథకాల ద్వారా ప్రభుత్వం ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు మరియు మందులను అందజేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చక్రపాణి, జిల్లా ప్రాజెక్టు నిర్వహణ అధికారి మునిసుబ్బరామిరెడ్డి, పర్యవేక్షకులు కామరాజు, శివ శంకర్, బాబు, నాగరాజు, క్షయ వ్యాధి పర్యవేక్షకురాలు సుమశ్రీ, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


# ఘనంగా ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం

## ప్రముఖ శాస్త్రవేత్త రాబర్ట్ కాక్ చిత్రపటానికి పూలమాలలు

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు మార్చి 24 :**



సామాజిక కేంద్రం మిడ్తూర్ నందు ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా టిబి బ్యాక్టీరియాను కనుగొనటువంటి ప్రముఖ శాస్త్రవేత్త అయిన రాబర్ట్ కాక్ చిత్రపటానికి పూలమాల వేసి డాక్టర్ అశ్విని,డాక్టర్ సారా, డాక్టర్ వీణా,డాక్టర్ అశ్విన్, సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ సత్యనారాయణ లు ఆయన సేవలను కొనియాడి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మూడు వారాలకు పైగా దగ్గు జ్వరము ఉన్నట్లయితే అన్ని ప్రభుత్వ హాస్పిటల్లోనూ పిహెచ్సిలోనూ సామాజిక ఆరోగ్య కేంద్రంలోనూ యు పి ఎస్ సి లోను గల పరీక్షలు చేసుకొని తగు మందులు వాడితే క్షయ వ్యాధి పూర్తిగా నివారించవచ్చని చెప్పారు.ఈ క్షయ వ్యాధి త్వరగా వ్యాపించే వ్యాధిని గాలి ద్వారా వ్యాపించే అంటూ వ్యాధి . కాబట్టి దగ్గు వచ్చినప్పుడు మూతికి రుమాలు గానీ చేతి గుడ్డ గానీ మోహానికి అడ్డంగా పెట్టుకుని దగ్గినట్లయితే ఈ వ్యాధి ప్రబలకుండా ఉంటుందని తెలియజేశారు. ఒకరి ఇంట్లో టీబి వచ్చినట్లయితే వారు పూర్తిగా ఆరు నెలలు మందులు వాడాలి ఇంట్లో వాళ్లకు కూడా ముందు జాగ్రత్తగా నాలుగు నెలలు మందులు మిగలవలసి వస్తుంది తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఈ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చునితెలియజేశారు.ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా క్షయ వ్యాధి గురించి ప్రజలు పూర్తిగా తెలుసుకోవాలని దీనికి సంబంధించి ఇప్పుడు అన్ని ప్రభుత్వ హాస్పిటల్ లోనూ గల్ల పరీక్షలు మైక్రోస్కోపిక్ ద్వారా మరియు ఎక్రే ద్వారా మరియు సి బి నాట్ మరియు ఆర్ టి సి పి ఆర్ ఆధునిక పరికరాల ద్వారా పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ చేసి క్షయ వ్యాధికి సంబంధించినటువంటి మందులు ఉచితంగా అన్ని ప్రభుత్వాసుపత్రిలోనూ ఇస్తారని ఎవరైతే క్షయ వ్యాధికి మందులు మింగుతున్నారు వారికి ప్రతి నెల 1000 రూపాయలు ఆర్థిక సహాయము ప్రభుత్వం అందిస్తుందని దీని ద్వారా పౌష్టికమైన ఆహారం తీసుకొని మందులు మిగిలినట్లయితే ఆరు నెలలలో ఈ వ్యాధి పూర్తిగా ఆరు నెలల్లో నయం అవుతుందని తెలియజేశారు జర్మనీకి చెందినటువంటి రాబర్ట్ కాక్ అనే శాస్త్రవేత్త 1882లో టీబీ బ్యాసిలై కనుగొనడం జరిగింది అందుకు గాను 1905లో రాబర్ట్ కాక్ కు నోబుల్ బహుమతి లభించింది క్షయ వ్యాధికి సంబంధించి పరిశోధనలో ముఖ్యమైన పాత్ర పోషించారు అందుకే ఆధునిక



మైక్రో బయాలజీ పితామహుడు అని వైద్రశాస్త్రంలో గొప్ప పేరు ఉంది. ఈ ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా ఇలాంటి గొప్ప శాస్త్రవేత్తలన అలాంటి వారిని జ్ఞాపకం చేసుకొని వారి సేవలను ప్రజలకు తెలియజేయడము ఎంతో అవసరమని తెలియజేశారు 2030 భారతదేశాన్ని క్షయ వ్యాధి రహిత దేశముగా తేవలసిన బాధ్యత మన అందరి పై ఉందని అని.... ఇందు గాను కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు క్షయ వ్యాధి నిర్మూలనకై కృషి చేస్తున్నాయి అని తెలిపారు.ఇందులో ఫార్మసీ ఆఫీసర్ శ్రీజ స్టాఫ్ నర్స్ ప్రశాంతి, శ్యామలమ్మ, సువేద మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐకానిక్ టవర్‌గా అసెంబ్లీ నిర్మాణం

**మంత్రి నారాయణ వెల్లడి**



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులపై రాష్ట్ర మున్సిపల్, పరిపాలన శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక అప్‌డేట్స్ ఇచ్చారు. అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ టవర్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఐకానిక్ కట్టడాలుగా నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల విశిష్టతను, నిధుల సమీకరణను మంత్రి నారాయణ వివరించారు. అమరావతి అసెంబ్లీ భవనాన్ని 250 మీటర్ల ఎత్తులో నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ భవనంపైకి ప్రజలు వెళ్లి మొత్తం అమరావతి నగరాన్ని వీక్షించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోని ఉత్తమ అసెంబ్లీ భవనాల్లో ఒకటిగా ఇది నిలుస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

అసెంబ్లీ, హైకోర్టుతో పాటు మరో ఐదు ఐకానిక్ టవర్లను అత్యద్భుతంగా నిర్మిస్తున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. ఐకానిక్ భవనాలు కాబట్టి సాధారణ భవనాల కంటే వీటికి ఖర్చు కొంత ఎక్కువగా

ఉంటుందని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లోని ఐకానిక్ భవనాల రేట్లతో పోల్చి వీటిని చూస్తున్నామని, ఎస్‌ఆర్ (÷ూఖీ) రేట్ల ప్రకారం నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాజధాని పనుల కోసం భారీ ఎత్తున నిధులను ప్రభుత్వం సమకూర్చుకుంటోందని మంత్రి నారాయణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 15 వేల కోట్లు, హడ్కో ద్వారా మరో రూ. 11 వేల కోట్లు సమకూర్చుకుంటున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

# క్షయతో మూడు నిముషాలకో ఇద్దరు మృతి

ఒకప్పుడు క్షయవ్యాధి సోకితే మరణం తప్పేది కాదు. కానీ ఆధునిక ప్రపంచంలో వైద్యశాస్త్రం అభివృద్ధి చెందడం, సకాలంలో వ్యాధిని గుర్తించి, మందులు ఇవ్వడం వల్ల, చికిత్స చేయడం వల్ల క్షయను అరికట్టడం సాధ్యమయ్యింది. అయినా నేటికీ మూడు నిముషాలకో ఇద్దరు క్షయవ్యాధితో మరణిస్తున్నారన్న గణాంకాలు చూస్తే భయమేస్తోంది. ఇది కేవలం నిర్లక్ష్యంతో పాటు, సకాలంలో వైద్యం చేయించుకోక పోవడం వంటి కారణాలని వైద్యులు చెబుతున్నారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 24న పాటిస్తారు. టీబీ వ్యాధిపై అవగాహన పెంచడం, దాని నిర్మూలనకు కృషి చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. 1882లో డా. రాబర్ట్ కోచ్ టీబీ బాసిల్లస్ క్షయ వ్యాధి కారకంను కనుగొన్న రోజుగా దీనిని జరుపుకుంటారు. 1882, మార్చి 24న డా. రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను (మైకోబ్యాక్టీరియమ్ టూబరిక్లోసిస్) మొదటిసారిగా కనుగొన్నాడు. 1982లో అంతర్జాతీయ క్షయ, ఊపిరితిత్తుల వ్యాధుల వ్యతిరేక యూనియన్, రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను కనుగొని 100 సంవత్సరాలైన సందర్భంగా మార్చి 24న ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం జరుపుకోవాలని ప్రతిపాదించింది.భయంకరమైన అంటువ్యాధైన టీబీ దేశంలో ప్రతి సెకనుకు ఒక్కరికి సోకుతున్నదని, ప్రతిరోజు దేశవ్యాప్తంగా 1000మంది క్షయ వ్యాధితో మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962ను క్షయవ్యాధి నివారణకు ప్రత్యేకమైన చర్యలను తీసుకోవడం ప్రారంభించింది. క్షయవ్యాధి అనేది మైకోబాక్టీరియం ట్యూబర్‌క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల కలిగే అంటువ్యాధి. ఇది ప్రధానంగా ఊపిరితిత్తులపై దాడి చేస్తుంది. దగ్గు, తుమ్ముల ద్వారా గాలిలో వ్యాపిస్తుంది. 2 వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు, జ్వరం, రాత్రి చెమటలు మరియు బరువు తగ్గడం వంటివి దీని ప్రధాన లక్షణాలు. 6-9 నెలల పాటు డాక్టర్ పర్యవేక్షణలో మందులు వాడితే ఇది పూర్తిగా నయమవుతుంది. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపిస్తుంది. కానీ మెదడు, మూత్రపిండాలు మరియు వెన్నెముక వంటి శరీరంలోని ఇతర భాగాలపై కూడా ఇది ప్రభావం చూపిస్తుంది. క్రియాశీల పల్మనరీ ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తులే ఈ వ్యవధి వ్యాప్తికి మూలం. నిజానికి ప్రస్తుతం క్షయకు అత్యాధునిక చికిత్సలు, మందులు అందుబాటులో ఉన్నాయి. కానీ ప్రజలు క్షయ గురించి ఇంకా అవగాహన కలిగించకోవడం లేదని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిని గుర్తించి సకాలంలో వైద్యం చేయించుకుంటే అటు వ్యక్తికే గాకుండా, సమాజా ఆరోగ్యానికి కూడా దోహదపడ్డవారు అవుతారు. 2016లో 10 లక్షల మంది చిన్నారులకు టీబీ సోకగా 2.5 లక్షల మంది పసివాళ్లు ప్రాణాలు కోల్పోయారంటే నమ్మశక్యం కాని విషయం. ప్రపంచం లోనే వందలో 4వ వంతు జనాభాలో క్షయ బ్యాక్టీరియా ఉందంటే ఈ వ్యాధి ప్రభావం ఏ మేర వ్యాపించి ఉందో అర్దం చేసుకోవచ్చు. టిబి వ్యాధిగ్రస్తులు మిగతా దేశాలతో పోలిస్తే భారత్‌లోనే ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఆధునిక కాలంలోనూ భారత్ లో విస్తరిస్తున్న అనేక వ్యాధుల్లో ఈ క్షయ వ్యాధి ఒకటి. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులకు సంబంధించినదే అయిన చర్మం నుంచి మెదడు వరకు శరీరంలోని ఏ భాగానికైనా వచ్చే అవకాశం ఉంది. క్షయ వ్యాధి ముఖ్యంగా శ్వాసకోశాన్ని దెబ్బ తీస్తుంది. ఈ వ్యాధి బారినపడి ఇప్పటికీ ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు.

ఈ వ్యాధి సోకిన వ్యక్తి నుంచి గాలిలోకి విడుదలయ్యే సూక్ష్మ చుక్కల ద్వారా ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి సులభంగా వ్యాపిస్తుంది.క్షయ వ్యాధి సోకిన వారిలో దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, రక్తంతో కూడిన దగ్గు, రాత్రిపూట చెమటలు పడుతుండడం మరియు కఫంలో రక్తం వంటి లక్షణాలు 2 వారాలకు మించి ఉంటాయి. ఎల్లప్పుడూ అలసిపోయినట్లు అనిపించడమే కాక, నొప్పి మరియు ప్రభావిత ప్రాంతాల్లో వాపు వస్తుంది. వ్యాధిగ్రస్తుల్లో శ్వాస ఆడకపోవడం, ఛాతి నొప్పి వంటి సమస్యలు కూడా సంభవిస్తాయి. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్యులను సంప్రదించి తుగ వైద్యసూచనలు పాటించాలి. లేకుండే ప్రాణాంతకంగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారలోపం మరియు సిలికోసిస్ ఉన్నవారి లోనూ ఈ వ్యాధి సోకుతుంది. ప్రజల నిర్లక్ష్యం కారణంగా ప్రపంచంలోని మొత్తం కొత్త టీబీ కేసుల్లో మూడింట రెండు వంతులు ఎనిమిది దేశాల్లో ఉన్నాయి, భారత్ అగ్రస్థానంలో ఉంది. క్షయ నివారణ మరియు

నివారించదగినదని వైద్యులు అంటున్నారు. వ్యాధి ఉన్న వ్యక్తి యొక్క అంటువ్యాధి అతను లేదా ఆమె గాలిలోకి విడుదల చేసే ట్యూబర్‌కిల్ బాసిల్లి సంఖ్యకు నేరుగా సంబంధం కలిగి ఉంటుంది. అనేక ట్యూబర్‌కిల్ బాసిల్లిని బహిష్కరించే వ్యక్తులు తక్కువ లేదా బాసిల్లిని బహిష్కరించే రోగుల కంటే ఎక్కువ అంటువ్యాధి కలిగి ఉంటారు.సకాలంలో వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకుంటే, సక్రమంగా మందులు వాడితే వ్యాధిని అదుపు చేయవచ్చని అంటున్నారు. జీవనశైలి మార్పులు కూడా ఈ కాలంలో వ్యాధిని నిర్మూలించడంలో సహాయపడతాయి. క్షయ అనేది చికిత్స చేయగల మరియు నయం చేయగల వ్యాధి. సమయానికి మందులను తీసుకోవడం వల్ల రక్తంలో ఔషధం యొక్క ఖచ్చితమైన ఏకాగ్రత స్థాయిని కొనసాగించవచ్చు. వ్యాధికారక క్రిములను చంపడానికి ఇది చాలా అవసరం. చాలా మంది రోగులు చికిత్స కొనసాగుతుండగా మెరుగైన పరిస్థితి కనిపించడంతో, అటువంటి రోగులు కొన్నిసార్లు చికిత్స చేస్తున్న వైద్యుడిని సంప్రదించకుండా వారి స్వంత చికిత్సను ఆపడానికి ఆకర్షితులవుతారు. ఇది హానికరం మరియు మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ క్షయవ్యాధి అభివృద్ధికి దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. చికిత్స సమయంలో ధూమపానం మరియు మద్యపానం చేయవద్దు. మీరు మందులు తీసుకునేటప్పుడు ధూమపానం చేస్తే, అది మీ చికిత్సను ప్రభావితం చేయవచ్చని కూడా వైద్యులు హెచ్చరిస్తున్నారు. చికిత్సకు కొన్ని మందులు కాలేయానికి హాని చేస్తాయి. వీటిని తీసుకుంటూ మద్యం సేవించడం వల్ల కాలేయంపై అదనపు భారం పెరుగుతుందని అంటున్నారు. ఏదేమైనా చికిత్స చేయించుకోవడం, వ్యాధిని గుర్తించడం, వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడడం వంటి వాటి వల్ల వ్యాధిని అరికట్ట వచ్చని అంటున్నారు. కేంద్రం కూడా క్షయ నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది.

# ఆందోళనకరంగా పశ్చిమాసియా పరిస్థితి

**యుద్ధంతో భారత్‌కు ఎన్నో సవాళ్లు**

**లోక్‌సభలో ప్రధాని మోడీ వెల్లడి**



న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. సోమవారం ఆయన లోక్‌సభలో మధ్యప్రాచ్యంలో యుద్ధం గురించి ప్రసంగించారు. మూడు వారాలుగా యుద్ధం కొనసాగుతోందన్న ప్రధాని మోదీ.. భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ యుద్ధం భారత్‌కు ఎన్నో సవాళ్లు తీసుకొచ్చిందని మోదీ అన్నారు. ప్రజలపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపిస్తోందని కూడా ప్రధాని మోదీ వెల్లడించారు. పశ్చిమాసియాలో కోటి మందికిపైగా భారతీయులు ఉన్నారని, గల్ఫ్‌లో ఉన్న భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టామని ప్రధాని మోదీ లోక్ సభలో చెప్పారు. 24 గంటలూ కంట్రోల్ రూమ్స్, హెల్ప్‌లైన్స్ ఏర్పాటు చేశామని, 3.75 లక్షల మంది భారతీయులు క్షేమంగా వెనక్కి వచ్చారని మోదీ తెలిపారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఆయిల్, గ్యాస్, ఎరువుల సరఫరాకు హోర్ముజ్ జలసంధి కీలకమని మోదీ చెప్పారు. ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దేశంలో 60 శాతం ఒఖఉ ఉత్పత్తి చేస్తున్నామని, 41 దేశాల నుంచి ఇంధనం కొనుగోలు చేస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోల్ రిజర్వ్ ఉన్నాయని, హోర్ముజ్ నుంచి మరిన్ని నౌకలు భారత్‌కు వస్తున్నాయని మోదీ వెల్లడించారు. రైల్వేల విద్యుదీకరణతో 180 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా అయిందని కూడా మోదీ లోక్ సభలో చెప్పారు. ప్రపంచానికి ఆర్థికమాంద్యం ముప్పు పొంచి ఉందన్న ప్రధాని, భారత్‌పై మాంద్యం ప్రభావం పడకుండా చూస్తున్నామని, ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని మోదీ అన్నారు. ఖరీఫ్‌లో రైతులకు డీజిల్ కొరత లేకుండా చూస్తున్నామని, పవర్ ఎ÷-లాంట్స్‌కు కావాల్సినంత బొగ్గు నిల్వలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. గల్ఫ్ సంక్షోభంపై పార్లమెంట్ మొత్తం ఒకే గళం వినిపించాలని మోదీ ఈ సందర్భంగా కోరారు. పశ్చిమాసియా సంక్షోభం.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై, ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. భారత్‌కు కూడా సవాళ్లు ఎదురవుతున్నాయి. మనకు ఎక్కువగా గల్ఫ్ నుంచే ముడిచమురు, గ్యాస్ వస్తోంది. యుద్ధం వల్ల ఇతర దేశాలతో జరిగే వాణిజ్యం దెబ్బతింటోంది. పశ్చిమాసియా ప్రాంతంలో దాదాపు కోటి మంది భారతీయులు నివసిస్తున్నారు. వాణిజ్య నౌకల్లోనూ అనేకమంది భారతీయ సిబ్బంది పనిచేస్తున్నారు. వారికి అవసరమైన సాయం అందిస్తున్నాం. భారత దౌత్య కార్యాలయాలు సాధ్యమైనంత తోడ్పాటు అందిస్తున్నాయి. ఈ ప్రాంతంలోని దేశాధినేతలతో ఇప్పటికే రెండుసార్లు మాట్లాడాను అని అన్నారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో భారతీయుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. యుద్ధం మొదలైనప్పటి నుంచి 3.75 లక్షల మంది భారతీయులు అక్కడి నుంచి

స్వదేశానికి చేరుకున్నారు. అదేవిధంగా దాదాపు వెయ్యిమంది విద్యార్థులు తిరిగి వచ్చారు. యుద్ధ ప్రభావిత దేశాల్లో సీబీఎస్‌ఈ ఇప్పటికే 10, 12వ తరగతి బోర్డు పరీక్షలను రద్దు చేసింది. పశ్చిమాసియా పరిణామాల విషయంలో కేంద్రం ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. అన్ని విధాలా సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. అలాగే దేశీయంగా ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచుతున్నాం. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సరఫరా సజావుగా జరిగేలా నిరంతర ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాదారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. గతంలో 27 దేశాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకునేవాళ్లం. ఇప్పుడు ఆ సంఖ్య 41కి పెరిగింది. మనవద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయి. వీటిని 65 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా పెంచే దిశగా కృషి చేస్తున్నాం అని వివరించారు. ఇంధనంలో ఇథనాల్ కలపడాన్ని పెంచడం ద్వారా ఏటా ముడి చమురు దిగుమతులను 4.5 కోట్ల బ్యారెళ్ల మేర తగ్గించగలిగాం. ప్రభుత్వ, పారిశ్రామిక రంగాల సంయుక్త కృషితో.. ఈ సంక్షోభం వల్ల తలెత్తే సవాళ్లను దీటుగా ఎదుర్కోగలమనే నమ్మకం ఉంది. యూరియా, ఇతర ఎరువుల విషయంలో రైతులకు సాధ్యమైనంతమేర సాయం అందిస్తూనే ఉంటాం. చర్చలు, దౌత్యం ద్వారా పశ్చిమాసియా సంక్షోభానికి శాంతియుత పరిష్కారం సాధించేలా అన్ని పక్షాలను ప్రోత్సహిస్తున్నాం అని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

# కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం






**డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా పార్టీలకు ప్రచారం**

**దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో ఉచిత ప్రసారం**

న్యూఢిల్లీ: నాలుగు అసెంబ్లీ ఎన్నికల వేళ భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీలకు ఉచిత ప్రసార సమయం కోసం డిజిటల్ వోచర్లను కేటాయిస్తున్నట్టు ప్రకటించింది. దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో మాత్రమే ఈ ఉచిత ప్రసార అవకాశం ఉంటుంది. త్వరలో అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ ఉచిత ప్రసార అవకాశం కల్పించింది.ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని 39ఏ సెక్షన్ కింద రాజకీయ పార్టీలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్టు ఈసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్నికలు జరుగనున్న ఐదు రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలకు ఐటీ ఎ÷-లాట్‌ఫాం ద్వారా ఈ డిజిటల్ టైమ్ వోచర్లు జారీ చేస్తున్నట్టు పేర్కొంది. ఈ బ్రాడ్‌కాస్ట్ విండో అభ్యర్థుల జాబితా విడుదలైన తేదీ నుంచి ప్రారంభమై పోలింగ్‌కు రెండ్రోజుల ముందు వరకూ కొనసాగుతుందని తెలిపింది. రాష్ట్ర/యూటీ స్థాయిలో పారదర్శకంగా డ్రా నిర్వహించడం ద్వారా బ్రాడ్‌కాస్ట్ స్లాట్‌లు నిర్ధారిస్తారు. ప్రతి పార్టీకి దూరదర్శన్, అల్ ఇండియా రేడియాలో 45 నిమిషాల ఉచిత ప్రసార సమయం కేటాయిస్తారు. గత అసెంబ్లీ సమయంలో పార్టీల పనితీరు ఆధారంగా కూడా అదనపు ప్రసార సమయం కేటాయించే వీలుంటుంది. సాంకేతిక, రెగ్యులేటరీ ప్రమాణాలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు ట్రాన్స్‌క్రిప్టులు, రికార్డింగ్‌లను ముందుగానే సమర్పించాల్సి ఉంటుంది. ఆయా రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను సమష్టిగా వ్యక్తం చేసేందుకు వీలుగా ప్రసార భారతి ప్యానల్ డిస్కషన్లు, డిబేట్లను కూడా నిర్వహిస్తుంది. చిత ప్రసార సమయం కేటాయింపు ద్వారా రాజకీయ పార్టీలు తమ విధానాలను, ప్రచారాన్ని ప్రజల్లోకి సులభంగా తీసుకువెళ్లవచ్చని ఈసీఐ భావిస్తోంది. ఇది ఎన్నికల పక్రియలో పారదర్శకతను పెంచి, సమాన అవకాశాలు కల్పించే డిజిటల్ చొరవగా పేర్కొంటోంది. ఇటీవల ఐదు రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించింది. కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో ఒకే దశలో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుండగా, తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ జరుగుతుంది. పశ్చిమబెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ ఉంటుంది. నాలుగు

# రూ.1 లక్షకు ఎంతొస్తుంది? పన్ను ఆదాకు ఏది బెస్ట్?



మీరు పన్ను ఆదా కోసం పెట్టుబడి పెట్టాలనుకుంటు న్నారా? మార్చి 31వ తేదీలోపు పూర్తి చేయండి. అలాగే కేంద్ర పథకం నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ ఎన్ఎస్‌సీ, 5 ఏళ్ల ట్యాక్స్ సేవింగ్ ఫిక్స్‌డ్ డిపాజిట్.. ఈ రెండింటిలో ఏది బెటర్? రూ.1 లక్ష డిపాజిట్ పై ఎందులో ఎంతొస్తుంది? ట్యాక్స్ బెనిఫిట్స్ ఎలా ఉన్నాయి.. అనేది తెలుసుకుందాం. పన్ను ఆదా పెట్టుబడుల కోసం చాలా రకాల మార్గాలు ఉన్నాయి. అందులో చాలా పాపులర్ అయినవి కేంద్ర పథకం నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్, 5 ఏళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్. ఈ రెండింటిలో పన్ను ఆదా బెనిఫిట్స్ తో పాటు ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, ఈ రెండింటిని పోల్చి చూసినప్పుడు ఎందులో ఎక్కువ లాభం? ఈ రెండు పథకాల ప్రయోజనాలు, పరిమితుల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. ఈ స్కీమ్స్‌లో రూ.1 లక్ష డిపాజిట్ చేస్తే ఎంత లాభం ఉంటుంది? నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ స్కీమ్‌లో ప్రస్తుతం 6.8 శాతం వడ్డీ రేటు వస్తోంది. ప్రతి ఏటా కంపౌండింగ్ బెనిఫిట్స్ లభిస్తాయి. అదే ట్యాక్స్ సేవింగ్స్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయానికి వస్తే వడ్డీ రేట్లు బ్యాంకులను బట్టి 6 శాతం నుంచి 8 శాతం వరకు ఉన్నాయి. ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీ జమ చేస్తారు. ఎఫ్‌డీ రేట్లు ముందుగా ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తాయి. ఎన్ఎస్‌సీ పెట్టుబడులు సెక్షన్ 80సీ పరిధిలోకి వస్తాయి. దీంతో రూ.1.5 లక్షల వరకు పన్ను ఆదా చేసుకోవచ్చు. ఇది ఓవరాల్ రిటర్న్స్‌ని పెంచుతుంది. మరోవైపు.. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చే వడ్డీ అనేది ట్యాక్స్ పరిధిలోకి వస్తుందని గుర్తుంచుకోవాలి. రూ. 40 వేల వడ్డీ లిమిట్ దాటితే 10 శాతం టీడీఎస్ కట్ అవుతుంది. ఇది సీనియర్ సిటిజన్లకు రూ.50 వేలుగా ఉంటుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపైనా రూ.1.5 లక్షల వరకు పన్ను బెనిఫిట్స్ పొందవచ్చు. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్‌లో కనీసం రూ.100 నుంచి పెట్టుబడి పెట్టవచ్చు. గరిష్ఠ పరిమితి అంటూ ఏమీ లేదు. 5 ఏళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లలో బ్యాంకులను బట్టి పెట్టుబడి లిమిట్ మారుతుంటుంది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ స్కీమ్ లో 5 ఏళ్ల లాకిని పీరియడ్ ఉంటుంది. ప్రత్యేక సందర్భాల్లో ప్రీమెచ్యూర్ చేస్తే పెనాల్టీలు కట్టాలి. ఎఫ్‌డీలు సైతం 5 ఏళ్ల లాకిన్ పీరియడ్ ఉంటుంది. అయితే, కొన్ని బ్యాంకులు ప్రీమెచ్యూర్ విత్ డ్రా ఆప్షన్ అందిస్తున్నాయి. అయితే పెనాల్టీలు ఉంటాయి.

# ఒకేసారి 4 స్పెషల్ స్కీమ్స్ ప్రకటించిన బ్యాంక్..



చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తున్నాయి. ఇటీవలి కాలంలో పలు బ్యాంకులు కొత్త స్కీమ్స్ కూడా తీసుకొస్తున్నాయి. వీటి కింద ఎక్కువ వడ్డీ రేట్లు అందిస్తున్నాయి. కిందటి రోజు ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒక స్పెషల్ డిపాజిట్ స్కీమ్ తీసుకురాగా.. ఇప్పుడు మరో బ్యాంకు కూడా అదే బాటలో పయనించింది. ఏకంగా 4 స్పెషల్ బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై చాలా మంది ఆసక్తి చూపిస్తుంటారు. గత కొంత కాలంగా చాలా బ్యాంకులు వడ్డీ రేట్లను ఎక్కువగా ఆఫర్ చేస్తుండటం ఒక కారణం కావొచ్చు. బ్యాంకుల్లో డిపాజిట్లపై వడ్డీ రేట్లను బట్టి గ్యారెంటీ రిటర్న్స్ ఆశించవచ్చు. ప్రభుత్వ బ్యాంకుల కంటే ప్రైవేట్ బ్యాంకులు వడ్డీ కాస్త ఎక్కువ ఇస్తాయి. అయితే ఇంకా స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో ఎక్కువగానే ఉంటుందని చెప్పొచ్చు. పలు బ్యాంకులు కొంతకాలంగా డిపాజిట్లకు సంబంధించి కొత్త స్కీమ్స్ ఆఫర్ చేస్తున్నాయి. అంటే నిర్దిష్ట కాల పరిమితితో ఎక్కువ వడ్డీ రేట్లు అందిస్తూ ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్ని తీసుకొస్తున్నాయి. ఇప్పుడు నార్త్ ఈస్ట్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఒకేసారి 4 స్పెషల్ ఎఫ్‌డీ పథకాల్ని ప్రకటించింది. దీంతో ఇప్పుడు రెగ్యులర్ సిటిజెన్లకు అత్యధికంగా 8.50 శాతం వడ్డీ అందుతుండగా.. సీనియర్ సిటిజెన్లకు మాత్రం 9.25 శాతం వరకు వడ్డీ అందుతోంది. ఈ మేరకు ఈ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు అధికారిక ప్రకటన విడుదల చేసింది. 2024, మార్చి 18 నుంచే కొత్త వడ్డీ రేట్లు అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. గరిష్ఠంగా రూ. 5 కోట్ల వరకు డిపాజిట్ చేయొచ్చని వెల్లడించింది. కొత్త స్పెషల్ స్కీమ్స్ వివరాలు ఇప్పుడు చూద్దాం. 366 రోజుల నుంచి 1095 రోజుల స్పెషల్ డిపాజిట్లపై జనరల్ సిటిజెన్లకు 7.75 శాతం వడ్డీ అందిస్తుండగా.. సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ 8.50 శాతం వడ్డీ వస్తోంది.

400 రోజుల టెన్యూర్‌తో స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం తీసుకురాగా.. ఇక్కడ రెగ్యులర్ సిటిజెన్లకు 8.4 శాతం, సీనియర్ సిటిజెన్లకు 9.15 శాతం వడ్డీ అందుతోంది. 555 రోజుల స్పెషల్ డిపాజిట్‌పై వరుసగా వీరికి 8.50 శాతం, 9.25 శాతం చొప్పున వడ్డీ ఇస్తోంది బ్యాంకు. 1111 రోజుల స్పెషల్ టెన్యూర్ డిపాజిట్‌పైనా ఇంతే మొత్తం వడ్డీ అందిస్తుండటం గమనార్హం.

ఈ బ్యాంకులో సాధారణంగా 7 రోజుల నుంచి పదేళ్ల వ్యవధి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 3.25 శాతం నుంచి గరిష్ఠంగా 850 శాతం వరకు వడ్డీ ఇస్తోంది. ఇదే సీనియర్ సిటిజెన్ల విషయానికి వస్తే 4 శాతం నుంచి గరిష్ఠంగా 9.25 శాతం వరకు వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తోంది. ఇతర స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల విషయానికి వస్తే శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో రెగ్యులర్ సిటిజెన్స్‌కు 3.75 శాతం నుంచి 8.50 శాతంగా ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు 4 నుంచి 9.20 శాతంగా ఉంది. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో రెగ్యులర్ సిటిజెన్లకు పైమాదిరిగానే ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 9 శాతం వడ్డీ వస్తోంది.

సూర్యోదయ్ బ్యాంకులో రెగ్యులర్ సిటిజెన్లకు 4 నుంచి 9.01 శాతం, 4.40 శాతం నుంచి 9.25 శాతం వరకు వడ్డీ రేట్లు ఉన్నాయి.

# లక్షను రూ. 15 కోట్లు చేసిన స్టాక్ ఇది.. టార్గెట్ ప్రైస్ భారీగా పెంపు!



స్టాక్ మార్కెట్లలో షార్ట్ టర్మ్ కంటే దీర్ఘకాలంలో ఇన్వెస్టర్లు మంచి రిటర్న్స్ అందుకుంటారన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మనం అలాంటి ఒక స్టాక్ గురించే తెలుసుకుందాం. ఇక్కడ ముఖ్యంగా బోనస్ షేర్లతోనే ఇన్వెస్టర్ల పంట పండిందని చెప్పొచ్చు. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా ఐదు సార్లు బోనస్ షేర్లను ఇష్యూ చేయడం విశేషం. దీంతో పెట్టుబడిపై ఎన్నో రెట్ల రాబడి అందుకున్నారు. దీని గురించి చూద్దాం. మీరు స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారా? లాంగ్ టర్మ్ స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ కేవలం స్టాక్ ధర పెరగడంతో మాత్రమే లాభం పొందడు. డివిడెండ్లు, బోనస్ షేర్లు, షేర్ల బైబ్యాక్, స్టాక్ స్ప్లిట్ వంటివి ఎన్నో ప్రభావితం చేస్తుంటాయి. దీంతో ఎలాంటి అదనపు పెట్టుబడి లేకుండానే అదిరిపోయే రిటర్న్స్ సొంతం చేసుకోవచ్చు. అందుకే దిగ్గజ పెట్టుబడిదారులు చాలా మంది కూడా స్టాక్స్‌ను దీర్ఘకాలం హోల్డ్ చేయాలని చెబుతుంటారు. సక్సెస్ అయింది ఎక్కువగా అలాంటి వారే కావడం విశేషం. అలా దీర్ఘకాలంలో పెద్ద మొత్తంలో రిటర్న్స్ అందించిన స్టాక్స్‌లో ఒకదాని గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. అదే సంవర్ధన మదర్‌సన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్. లాంగ్ టర్మ్ ఇన్వెస్టర్లకు ఇది ఏకంగా 1,38,900 శాతం రిటర్న్స్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ స్టాక్ ధర రూ. 112 లెవెల్స్‌లో ఉంది. గత కొంత కాలంగా ఈ షేరు కాస్త ఒడుదొడుకులకు లోనైంది. అంతలా రిటర్న్స్ అందించలేదు. ఏడాదిలో 70 శాతం రిటర్న్స్ ఇచ్చినప్పటికీ సుదీర్ఘ కాలంలో మాత్రం భారీగా పెరిగింది. దీని మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 75.62 వేల కోట్లుగా ఉంది. 52 వారాల గరిష్ఠ ధర రూ. 126.50 కాగా.. కనిష్ఠ ధర రూ. 111.40 గా ఉంది. షార్ట్ టర్మ్‌లో పెద్దగా రిటర్న్స్ అందించని ఈ స్టాక్ లాంగ్ టర్మ్‌లో ఇన్వెస్టర్ల పంట పండించింది. తలరాతనే మార్చేసింది. 1999లో ఈ స్టాక్ ధర పైసా కంటే తక్కువే. అంటే 25 ఏళ్ల కింద కిందట ఈ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెట్టి అలాగే హోల్డ్ చేసినట్లయితే ఆ పెట్టుబడి ఇప్పుడు రూ. 15 కోట్లకు చేరింది.

5 సార్లు బోనస్ షేర్లు.. రెండు దశాబ్దాల వ్యవధిలో ఈ కంపెనీ ఏకంగా 5 సార్లు బోనస్ షేర్లను ప్రకటించింది. ప్రతిసారీ 1:2 రేషియోలో అంటే ఇన్వెస్టర్ దగ్గర ఉన్న ప్రతీ 2 షేర్లకు అదనంగా ఒక షేరు ఉచితంగా వచ్చి చేరింది. ఇలా మొత్తం 5 సార్లు ఇన్వెస్టర్లు ఫ్రీ షేర్లు పొందారు. మొదటగా 2012లో బోనస్ షేర్లు ప్రకటించగా.. తర్వాత మరో 4 సార్లు ఆఫర్ చేసింది. దీంతో షేర్ల సంఖ్య విపరీతంగా పెరిగిందని చెప్పొచ్చు. మదర్‌సన్ స్టాక్ రానున్న రోజుల్లో కూడా ముందుకు దూసుకెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రముఖ బ్రోకరేజీ సంస్థ ప్రభుదాస్ లీలాధర్ ఈ స్టాక్ బుల్లిష్ జోన్‌లో ఉన్నట్లు చెబుతోంది. స్టాక్ రేటింగ్ పెంచింది. బై కాల్ ఇచ్చి టార్గెట్ ప్రైస్‌ను రూ. 150 గా పేర్కొంది. ప్రస్తుత ధరతో పోలిస్తే ఇది దాదాపు 30 శాతం ఎక్కువే. ఇటీవల డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో ఈ కంపెనీ ఏకీకృత ప్రాతిపదికన రూ. 25,752. 26 కోట్ల నికర ఆదాయాన్ని ప్రకటించింది. నికర లాభం రూ. 570 కోట్లుగా నమోదైంది.

# వెంటనే పూర్తి చేయాలని ఆదేశం!

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొన్ని ఎంపిక చేసిన బ్యాంకులకు తీవ్ర హెచ్చరికలు చేసింది. సైబర్ దాడులు జరిగేందుకు అవకాశం ఉందని, అలాంటి రిస్కులను ఎదుర్కొనేందుకు సెక్యూరిటీని తీవ్రతరం చేయాలని ఆదేశించింది. సీఎస్ఐటీఈ ప్రత్యేక తనిఖీల్లో లోపాలు గుర్తించినట్లు వెల్లడించింది. బ్యాంకుల పని తీరు, వాటి భద్రతపై ఎప్పటికప్పుడు నిఘా వేస్తుంది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. మార్గదర్శకాలను ఉల్లంఘించిన బ్యాంకులపై చర్యలు తీసుకోవడంతో పాటు సైబర్ దాడుల వంటి రిస్కులు ఎక్కువగా ఉన్న వాటిని హెచ్చరిస్తుంది. తాజాగా అలాంటి హెచ్చరికలే చేసింది. కొన్ని బ్యాంకులకు తీవ్రమైన సైబర్ దాడుల ముప్పు పొంచి ఉన్నట్లు హెచ్చరికలు చేసిందని ఇండస్ట్రీ వర్గాలు తెలిపాయి. వాటిని ఎదుర్కొనేందుకు వెంటనే సెక్యూరిటీని బలోపేతం చేసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నాయి. ఈ మేరకు సైబర్ సెక్యూరిటీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎగ్జామినేషన్ సిఫార్సుల మేరకు బ్యాంకులకు హెచ్చరికలు పంపించింది రిజర్వ్ బ్యాంక్. తమ తనిఖీల్లో లోపాలు గుర్తించిన ప్రతి చోటా ఆర్‌బీఐ యాక్షన్ పాయింట్లను కూడా అందించింది. సీఎస్ఐటీఈ అనేది ఆర్‌బీఐకి అనుబంధంగా పని చేస్తుంది. విపత్తులను ఎదుర్కొనేందుకు బ్యాంకుల సన్నద్ధత, ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్ ప్లాట్ ఫామ్స్ సామర్థ్యాలు, మోసాలను గుర్తించే సామర్థ్యం వంటి వివిధ రకాల బ్యాంకుల సామర్థ్యాలను అంచనా వేసేందుకు సహాయం చేస్తుంది. అన్ని బ్యాంకుల ఐటీ సిస్టమ్స్ లో లోతైనా పరిశీలన చేస్తుంది ఈ పర్యవేక్షణ బృందాలు. గ్రే ప్రాంతాలను గుర్తించి తీసుకువాల్సిన చర్యలను సూచిస్తాయి. అయితే, సాధారణంగా రిజర్వ్ బ్యాంక్ ప్రతి ఏటా నిర్వహించిన యాన్యువల్ రిస్క్ అసెస్మెంట్ తనిఖీలకు సీఎస్ఐటీఈ అనేది వేరుగా ఉంటుంది. బ్యాంకులపై నిఘా పెంచే క్రమంలో ఈ సెబర్ సెక్యూరిటీ ఫ్రేమ్ వర్క్ ప్రారంభించింది ఆర్‌బీఐ. 'బ్యాంకుల్లోని సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాల్లో ఉన్న లోపాలను గుర్తించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ సారి ఎక్కడ చర్యలు తీసుకోవాలో సూచిస్తూ కొన్ని యాక్షన్ పాయింట్లు అందించింది. ' అని ఓ బ్యాంక్ పేర్కొన్నట్లు మనీకంట్రోల్ పేర్కొంది. ఈ విషయంపై ఆర్‌బీఐకి ఇ-మెయిల్ పంపించగా ఎలాంటి సమాధానం రాలేదని తన కథనంలో పేర్కొంది. మరోవైపు.. ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ టి.రాబి శంకర్ ఫిబ్రవరి 9 వ తేదీన కీలక వ్యాఖ్యలు చేశారు. బ్యాంకింగ్ సెక్టార్ సరికొత్త సైబర్ సెక్యూరిటీ రిస్క్‌లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కస్టమర్ల సౌకర్యం సహా ఇతర అంశాలపై ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని, దాంతో పాటు మెరుగైన సౌకర్యాలను అందించాలన్నారు. ఈ మేరకు ముంబైలో జరిగిన 19 వ బ్యాంకింగ్ టెక్నాలజీ కాన్ఫరెన్స్ లో పేర్కొన్నారు. బ్యాంకులు తమ సెక్యూరిటీ వ్యవస్థలను బలోపేతం చేసుకోవాలని, లోపాలు గుర్తించిన వాటిని సరి చేసుకోవాలన్నారు.

# అడుగు దూరంలో మూడో ప్రపంచ యుద్ధం..



ఉక్రెయిన్‌తో గత రెండు సంవత్సరాలుగా యుద్ధం చేస్తోన్న రష్యా.. తన పంతం నెగ్గించుకునేందుకు ఎంతటి సాహసానికైనా వెనుకాడబోమని అంటోంది. ఆ దేశ అధ్యక్షుడు పుతిన్.. పలుసార్లు అణు యుద్ధం గురించి కూడా హెచ్చరించారు. ఉక్రెయిన్‌కు నాటో బలగాలు సాయం చేయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్యా, అమెరికా నేతృత్వంలోని నాటో కూటమి మధ్య ఘర్షణ తలెత్తితే అది మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందని పుతిన్ అన్నారు. అయితే, దీన్ని ఎవరూ కోరుకోవడం లేదని తెలిపారు. నాటో దళాలు ఇప్పటికే ఉక్రెయిన్‌లో ఉన్నాయని చెప్పారు. మూడో ప్రపంచ యుద్ధం అడుగు దూరంలో ఉందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ దేశాలను హెచ్చరించిన పుతిన్.. అమెరికా నేతృత్వంలోని నాటో సైనిక కూటమి, రష్యా మధ్య ప్రత్యక్ష వైరుధ్యం అంటే మూడో ప్రపంచ యుద్ధానికి ఒక అడుగు దూరంలో ఉందని, అయితే అలాంటి దృశ్యాన్ని ఎవరూ కోరుకోవడం లేదని ఆయన అన్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధంతో రష్యా, పశ్చిమ దేశాల మధ్య సంబంధాలు 1962లో క్యూబా సంక్షోభం తర్వాత అత్యంత దారుణంగా దెబ్బతిన్నాయి. పుతిన్ తరుచూ అణు యుద్ధం గురించి హెచ్చరించినా కానీ ఉక్రెయిన్‌లో అణ్వాయుధాలను ఉపయోగించాల్సిన అవసరం తనకు ఎప్పుడూ కలగలేదని చెప్పారు.రాబోయే రోజుల్లో ఉక్రెయిన్‌లో నాటో సైనిక దళాలను మోహరించడాన్ని తాను తోసిపుచ్చలేనని గత నెలలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ వ్యాఖ్యానించారు. వీటిని తూర్పు ఐరోపాలోని పలు దేశాలు ఖండించాయి. ఈ క్రమంలో మెక్రాన్ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. రష్యా, నాటో బలగాల మధ్య యుద్ధ ముప్పు గురించి రాయిటర్స్ అడిగిన ప్రశ్నలకు పుతిన్ పై విధంగా స్పందిం చారు. ఆధునిక ప్రపంచంలో ఏదైనా సాధ్యమే అని ఆయన బదులిచ్చారు. 'ఇది పూర్తి స్థాయి మూడో ప్రపంచ యుద్ధం.. ఒక అడుగు దూరంలో ఉంటుందని అందరికీ స్పష్టత ఉంది.. దీని గురించి ఎవరికీ ఆసక్తి లేదని నేను భావిస్తున్నాను' అని రష్యా చరిత్రలో అతిపెద్ద విజయం సాధించిన తర్వాత పుతిన్ విలేకరులతో అన్నారు. అయితే, ఉక్రెయిన్‌లో నాటో సైనిక సిబ్బంది ఇప్పటికే ఉన్నారని, రష్యా యుద్ధభూమిలో ఇంగ్లీష్, ఫ్రెంచ్ రెండింటినీ మాట్లాడిందని పుతిన్ తెలిపారు. 'ఇందులో మొదట వారికి ఎటువంటి మంచి జరగడం లేదు.. ఎందుకంటే వారు అక్కడ పెద్ద సంఖ్యలో చనిపోతున్నారు' అని పేర్కొన్నారు.

ఇక, మార్చి 15 నుంచి 17 మధ్య రష్యా ఎన్నికల సమయంలో ఉక్రెయిన్ దాడులను తీవ్రతరం చేసింది. సరిహద్దు ప్రాంతాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నించింది. ఉక్రెయిన్‌లోని ఖార్కివ్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడం అవసరమని మీరు భావిస్తున్నారా? అని అడిగిన ప్రశ్నకు పుతిన్.. దాడులు ఇలాగే కొనసాగితే తమ భూభాగాన్ని రక్షించడానికి రష్యా మరింత ఉక్రేనియన్ భూభాగం నుంచి బఫర్ జోన్‌ను సృష్టిస్తుందని చెప్పారు.

'ఈ రోజు జరుగుతున్న విషాద సంఘటనలను దృష్టిలో ఉంచుకుని, కీవ్ పాలనలోని భూభాగాల్లో ఒక నిర్దిష్ట 'శానిటరీ జోన్'ని సృష్టించడానికి మేము ఏదో ఒక సమయంలో బలవంతపు చర్యలు చేపడతాం' అని పుతిన్ అన్నారు. అయితే, దీనికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించడానికి నిరాకరించిన పుతిన్.. అటువంటి జోన్ రష్యన్ భూభాగాన్ని చేరుకోకుండా విదేశీ ఆయుధాలను నిరోధించడానికి తగినంత పెద్దదిగా ఉండాలని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని తీవ్రతరం చేయడాన్ని మెక్రాన్ ఆపివేసి.. శాంతి స్థాపనలో కీలక పాత్ర పోషించాలని తాను కోరుకుంటున్నానని పుతిన్ అన్నారు.. 'నేను పదే పదే చెబుతున్నాను.. నేను మళ్లీ అదే చెబుతాను.. మేము శాంతి చర్చల కోసం ఉన్నాం.. కానీ శత్రువుల తూటాలు అయిపోతున్నందున కాదు' అని రష్యా అధ్యక్షుడు ఉద్ఘాటించారు.

# సార్వత్రిక ఎన్నికల వేళ ఈసీ సంచలన నిర్ణయం.. 6 రాష్ట్రాల హోం సెక్రటరీల తొలగింపు.. డీజీపీ కూడా!




లోక్‌సభ ఎన్నికల వేళ కేంద్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం తీసుకుంది. 6 రాష్ట్రాలకు చెందిన హోం శాఖ సెక్రటరీలను తొలగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే ఓ రాష్ట్ర డీజీపీని కూడా విధుల నుంచి తప్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల విడుదల చేసింది. ఈ క్రమంలోనే దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రాష్ట్రాల హోం శాఖ కార్యదర్శు లను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలోనే బెంగాల్ పోలీస్ బాస్‌ను పక్కన పెడుతూ సంచలన ఉత్తర్వులు వెలువరించింది.

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రాష్ట్రాల హోం శాఖ కార్యదర్శులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గుజరాత్, ఉత్తరప్రదేశ్, బీహార్, జారండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ హోం శాఖ కార్యదర్శులను ఎన్నికల సంఘం తొలగిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది.

**సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల విడుదల చేసింది. ఈ క్రమంలోనే దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రాష్ట్రాల హోం శాఖ కార్యదర్శు లను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలోనే బెంగాల్ పోలీస్ బాస్‌ను పక్కన పెడుతూ సంచలన ఉత్తర్వులు వెలువరించింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రాష్ట్రాల హోం శాఖ కార్యదర్శులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.**

అలాగే మిజోరం, హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వాల్లోని సీనియర్ అధికారులపై కూడా వేటు పడింది. మరోవైపు.. పశ్చిమ బెంగాల్ డీజీపీ రాజీవ్ కుమార్‌ను కూడా విధుల నుంచి ఎన్నికల సంఘం తొలగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక ఈసీ తొలిసారి చర్యలు తీసుకుంది. బృహన్ ముంబై కార్పొరేషన్ అధికారులపైనా కూడా ఈసీ వేటు వేసింది. బీఎంసీ కమిషనర్, అదనపు, డిప్యూటీ కమిషనర్లను ఈసీ తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



# ఫిట్‌గా, యాక్టివ్‌గా ఉంటారు..!









గృహిణులు శరీరానికి వ్యాయామం ఉండట్లేదని ఫీల్ అవుతూ ఉంటారు. రోజంతా ఇంటిపనులతోనే సరిపోతుంది.. ఇక వ్యాయామాలని సమయం ఎలా కేటాయించాలని బాధపడుతూ ఉంటారు. అయితే.. ఇంటి పని చేస్తూ కూడా ఫిట్‌గా ఉండొచ్చని నిపుణులు అంటున్నారు. గిన్నెలు శుభ్రం చేసుకోవడం, బట్టలు ఉతకడం.. ఇంటిని క్లీన్ చేసుకోవడం.. ఇలా మనం చేసే ప్రతి పనీ మన శరీరానికి వ్యాయామంలా పని చేస్తాయని నిపుణులు అంటున్నారు.? తుడిస్తే.. వెన్నెముక స్ట్రాంగ్ అవుతుంది.. ఇల్లు ఊడవడం, తుడవడం.. లాంటి పనులంటే చాలామంది ఇట్రెస్ట్ చూపించరు. కానీ ఈ పనులు చేస్తే.. భుజాల్లోని కండరాల్లో కదలికలు జరిగి.. అవి మరింత దృఢమవుతాయి. అలాగే వెన్నెముక కూడా నిటారుగా ఉంటుంది. నిల్చొని చేస్తే.. కాళ్లు స్ట్రాంగ్ అవుతాయ్.. ఇంట్లో ఆడవాళ్లు ఎక్కువగా నిలబడే పనిచేస్తూ ఉంటారు. రోజంతా నిలబడి ఉంటే.. కాళ్లు లాగేస్తూ ఉంటాయి, లేదంటే 'నడుం నొప్పి వస్తుంది'. కొందరికైతే.. నీరసం కూడా వచ్చేస్తూ ఉంటుంది. ఇలా నిలబడి పనిచేస్తే..కాళ్లు, నడుం భాగంలోని కండరాలు దృఢమవుతాయని చెబుతున్నారు. షెల్ఫ్‌లు క్లీన్ చేస్తే.. ఇంట్లో ఉండే షెల్ఫ్‌లు, వస్తువులు శుభ్రం చేసేటప్పుడు మన భుజాలను పైకి, కిందికి కదపాల్సి ఉంటుంది. ఇలా చేయడం వల్ల భుజాల్లోని కండరాల్లో కదలికలు జరిగి అవి మరింత దృఢమవుతాయి. బట్టలు ఉతికి, ఆరేస్తే.. పొట్టలోని కండరాలకు మంచి వ్యాయామం అందుతుంది. అలాగే శరీరంలోని అనవసర క్యాలరీలు కూడా ఖర్చవుతాయి. కాబట్టి ఎప్పుడూ వాషింగ్ మెషీన్‌పై ఆధారపడకుండా.. అప్పుడప్పుడూ చేత్తో ఉతకడం అలవాటు చేసుకోండి. బట్టలు ఇంట్లోనే ఐరన్ చేసుకుంటే.. భుజాలు, కాళ్ల పిక్కల్లోని కండరాలకు వ్యాయామం అందుతుంది. బరువులెత్తితే.. మంచిదే.. ఇంటి పనుల్లో.. బరువులెత్తడం, వస్తువుల ను ఒకచోట నుంచి మరోచోటుకి మార్చడం కామన్. వీటి వల్ల కూడా శరీరానికి మంచి ఎక్సర్‌సైజ్ అందుతుంది. ఇలాంటి పనులు చేయడం వల్ల వెన్నెముక స్ట్రాంగ్ అవుతుంది. మోకాళ్ల సమస్యలూ రావు. అలాగే నడవడం, వంగడం లాంటివి చేస్తే.. నడుము స్ట్రాంగ్ అవుతుంది.

# ఆవనూనె ఇలా వాడితే గుండె, కీళ్ళ సమస్యలు దూరం..









చలికాలం వచ్చిందంటే మనం ప్రతి విషయాల్లోనూ మార్పులు చేయాలి. అలాంటి వాటిలో నూనె కూడా మార్చాలి. అందుకోసం ఆవ నూనె వాడడం మంచిది. ఆవాల నూనెతో ఉపయోగాలు ఆవాల నూనెతో ఉపయోగాలు చలికాలంలో ఉదయం ఎక్కువగా చలి ఉంటుంది. ఇది బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్స్ ఎక్కువగా స్ప్రెడ్ అవుతుంటాయి. ఇలాంటప్పుడు అనేక సమస్యలు వస్తాయి. వీటిని తగ్గించేందుకు మెడిసిన్ వాడతాం. అయితే, సమస్య వచ్చాక బాధపడే బదులు రాకముందే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మంచిది కదా. అందులో భాగంగా ఆవనూనె చాలా హెల్ప్ చేస్తుంది. దీనిని వాడితే అనేక సమస్యల నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు. ఆయుర్వేదంలో ఆవనూనెలో ఎక్కువగా ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి మన బాడీకి విటమిన్ ఇ, మినరల్స్‌తో పాటు పోషకాలను అందిస్తాయి. చలికాలంలో ఆవనూనె తీసుకోవడం చాలా మంచిది. దీని వల్ల చాలా లాభాలు ఉన్నాయి.

గుండె ఆరోగ్యానికి.. ఆవాల నూనెలో ఒమేగా 3, ఒమేగా 6 మూలకాలు ఉన్నాయి. ఇవి శరీరంలో రక్త ప్రసరణ సులభతరం చేస్తాయి. రక్తపోటుని కంట్రోల్ చేయడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని పెంచుతుంది. కాబట్టి, చలికాలంలో వంటల్లో ఆవ నూనె వాడడం వల్ల గుండె సమస్యలు దూరమవుతాయి.

జలుబు, దగ్గు.. జలుబు, దగ్గు సమస్యలతో బాధపడేవారు ఆవ నూనె వాడడం వల్ల రిలీఫ్‌గా ఉంటుంది. ఇందుకోసం కొద్దిగా ఛాతీపై ఆవ నూనె వేసి రుద్దాలి. దీని వల్ల ఛాతీలో పేరుకుపోయిన కఫం తగ్గిపోతుంది. దీని వల్ల బాడీలోని అదనపు నీరు కూడా తగ్గిపోతుంది. చాలా మందికి జలుబు ఎక్కువై శ్వాస తీసుకోవడం కూడా ఇబ్బందిగా ఉంటుంది. అలాంటివారు ఆవ నూనె రాస్తే సమస్య తగ్గిపోతుంది. అదే విధంగా వేడి నీటిలో కొద్దిగా ఆవ నూనె వేసి ఆవిరిపట్టినా ప్రయోజనం ఉంటుంది.

కీళ్ళనొప్పులు.. కలికాలంలో కాళ్ళు, చేతుల నొప్పులు ఉంటాయి. అందుకోసం ఆవ నూనెని చేసి వంట చేస్తే ఎముకల సంబంధిత సమస్యల దూరమవుతాయి. దీనికోసం వెల్లుల్లిని ఆవా నూనెలో వేసి మరిగించి నొప్పి ఉన్న చోట మసాజ్ కూడా చేయొచ్చు.

ఆర్థరైటిస్.. చలికాలంలో ఎముకల సమస్యలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, గోరువెచ్చని ఆవ నూనెని మసాజ్ చేస్తే రక్త ప్రసరణ పెరిగి కీళ్ళనొప్పులు, తీవ్రంగా ఉండే నొప్పులు దూరమవుతాయి.

నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# చలికాలంలో మీ గుండె జాగ్రత్త..!









శీతాకాలంలో గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. వాతావరణ ఉష్ణోగ్రతలు వేగంగా తగ్గిపోవటానికీ, గుండె జబ్బులకీ మధ్య సంబంధం ఉందని స్వీడన్‌లోని లండ్ విశ్వవిద్యాలయం పరిశోధనలు స్పష్టం చేశాయి. చలికాలం హృదయ ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. ముఖ్యంగా, ఇప్పటికే గుండె సమస్యలు ఉన్నవారు.. చాలా జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. ఈ సీజన్‌లో ఎక్కువగా కరోనరీ ఆర్టరీ డిసీజ్ ముప్పు పెరుగుతుంది. ఈ సీజన్‌లో గుండె సమస్యలు రావడానికి కారణాలు, లక్షణాలు, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో హోమియోపతి వైద్యురాలు వందనా గులాటీ మనకు వివరించారు.

గుండె సమస్యలు ఎందుకు వస్తాయి.. గుండె కండరాలకు రక్తాన్ని సరఫరా చేయడానికి బాధ్యత వహించే కొరోనరీ ధమనులు ఇరుకైనప్పుడు హార్ట్ బ్లాక్ ఏర్పడ్డుంది. సూర్యరశ్మి తక్కువగా ఉండటం, చల్లగాలులు తీవ్రంగా వీచటం, వాతావరణంలో తేమ ఎక్కువగా ఉండటం.. ఇలాంటి పరిస్థితుల్లో మన శరీరంలో ఉష్ణోగ్రతను నెగ్గుకొచ్చే శక్తి తగ్గిపోయి.. ఆ ప్రభావం నేరుగా ఒంట్లోని అవయవాల మీద పడుతోంది. (థర్మల్ కండక్షన్). దీంతో రక్తనా ళాలు చలికి ప్రతిస్పందించి.. ధమనుల్లో రక్తపోటు పెరిగిపోయి.. తీవ్రమైన వణుకు, గుండెపోటు రావడానికి ఆస్కారం ఉంటోందని నిపుణులు అంటున్నారు. చల్లని వాతావరణంలో రక్తపోటు పెరుగుతుంది, ఇది గుండెపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. ఇది గుండె సమస్యలు ముప్పును పెంచుతుంది.

ఇవి తింటే.. గుండె సమస్యలు రావు..! ఈ లక్షణాలు కనిపిస్తాయి.. ఛాతీ నొప్పి, అసౌకర్యం తరచుగా ఛాతీ బిగుతుగా అనిపించడం, ఒత్తిడిగా అనిపించడం జరుగుతుంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది చిన్న పని చేసినా.. అలసటగా, బలహీనంగా అనిపిస్తుంది. గుండెకు రక్త ప్రసరణ తగ్గి.. మూర్ఛ, మైకము వస్తాయి.

వెచ్చగా ఉండండి.. ఈ సీజన్‌లో గుండె సమస్యలు, గుండె పోటు నుంచి రక్షణ పొందడానికి.. వెచ్చగా ఉండటం చాలా ముఖ్యం. మీరు వెచ్చగా ఉండటానికి ఉన్ని దుస్తులు ధరించండి. ఇవి చలి నుంచి.. రక్తనాళాలు కుంచించుకుపోకుండా నిరోధిస్తుంది.

రోజూ వ్యాయామం చేయండి.. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, రోజూ వ్యాయామం చేయడం చాలా ముఖ్యం. వ్యాయామం మీ గుండెకు రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. చలికాలంలో బయట వ్యాయామం చేయడం కంటే.. ఇంట్లోనే వర్క్అవుట్స్ చేయండి.

హెల్తీ డైట్ తీసుకోండి.. మీ గుండె ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి.. మీ డైట్‌లో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రొటీన్లు తీసుకోండి. వీటిల్లోని యాంటీ ఆక్సిడెంట్లు, పీచు గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

ఒత్తిడి తగ్గించుకోండి.. ఒత్తిడి కారణంగానూ గుండె సమస్యల ముప్పు పెరుగుతుంది. ఒత్తిడి తగ్గడానికి దోహదం చేసే ప్రాణాయామం, ధ్యానం వంటి వాటితో గుండెజబ్బు ముప్పు 48% వరకు తగ్గుతున్నట్టు అధ్యయనాలు పేర్కొంటున్నాయి. కాబట్టి రోజూ కొంతసేపు ప్రశాంతమైన వాతావరణంలో వీటిని సాధన చేయడం మంచిది. నీళ్లు పుష్కలంగా తాగండి, ఎందుకంటే డీహైడ్రేషన్ గుండెపై ఒత్తిడిని కలిగిస్తుంది.

# ఇంట్లోనే పెడిక్యూర్ చేసుకోండిలా..!



బ్యూటీ పార్లర్‌లో పెడిక్యూర్ కోసం వందల రూపాయలు ఖర్చు చేస్తూ ఉంటారు. ఇంట్లోనే కొన్ని సహజ పదార్థాలతో మీ పాదాలను మెరిపించేయండి.

అందంగా ఉండాలని ఎవరికుండదు? అందంగా కనిపించడానికి ప్రయత్నం చేయని వారుండరు. ఈ రోజుల్లో.. జుట్టు నుంచి పాదాల వరకూ ప్రతి ఒక్కటీ అందంగా ఉండాలి అని కోరుకునే అమ్మాయిలే ఎక్కువ. అందం కోసం ఎంత ఖర్చైనా పెడుతున్నారు. మృదువైన, అందమైన కాళ్ల కోసం.. పార్లర్‌లో పెడిక్యూర్ చేయించుకుంటూ ఉంటారు. కొన్ని సార్లు పాదాలకీ అంత ఖర్చెందుకు అనిపిస్తుంది. ఇంట్లోనే కూర్చుని సహజ పదార్థాలతో మీ పాదాలను అందంగా, మృదువుగా మార్చుకోవచ్చు. అది ఎలానో ఈ స్టోరీలో చూద్దాం.

ముందుగా కాలి గోళ్ల పెయింట్‌ను తొలగించండి. తరువాత గోళ్లను అనుకున్న రీతిలో కట్ చేసుకోండి. ఆ తరువాత ఒక టబ్‌లో గోరువెచ్చని నీళ్లు తీసుకుని దానిలో చిటికెడు ఉప్పు, సుగంధ నూనే, నిమ్మరసం షాంపు వేసి 30 నిమిషాల పాటు పాదాలను నానబెట్టండి. ఉప్పును చేర్చటం వల్ల పాదాల్లోని దుమ్మును దూరం చేసి చర్మాన్ని మృదువుగా చేస్తుంది.

మంచి ప్యూమిస్‌స్టోన్‌తో మురికి వదిలేంత వరకూ స్క్రబ్ చేయాలి. లేదా గరుకుగా ఉండే పిండితో మడమలు అరికాళ్లు శుభ్రంగా రుద్దాం. పాదాల చుట్టూ పేరుకున్న మృతకణాలు, తెల్లనిపొర తొలగిపోయి మృదువుగా మారతాయి.

ఈ ప్రక్రియ మొత్తం పూర్తయిన తరువాత మర్దనా ఆయిల్ లేదా మాయిశ్చరైజర్‌తో పాదాలను మొదట సుతిమెత్తంగా, తరువాత కాస్త గట్టిగా మసాజ్ చేసుకోండి.

ఇప్పుడు స్క్రబ్ చేసుకోవడానికి రెండు స్పూన్ల కొబ్బరి నూనె, నాలుగు చెంచాల చక్కెర, స్పూన్ చొప్పున నిమ్మరసం, తేనెలను ఒక గిన్నెలో వేసి బాగా మిక్స్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని వేళ్లు, అరికాళ్లకు మసాజ్ చేసి, ఆపై నీటితో కడిగేసుకోవాలి. ఆ తర్వాత మాయిశ్చరైజర్ అప్లై చేసుకోండి.

వారానికి రెండు సార్లు ఇలా.. పాదాలను మెరిపించడంలో అరటితొక్కలు చక్కగా పనిచేస్తాయి. అరటితొక్కలను పాదాలపైన రుద్దితే మృతకణాలు, దుమ్మూ ధూళీ తొలగిపోతాయి. అరటి తొక్కలను ముక్కలుగా తరిగి కొద్దిగా తేనె వేసి పేస్టు చేయాలి. ఈ పేస్టుని పాదాలకు రాయాలి. అరగంట తరువాత సాధారణ నీటితో కడిగేయాలి. ఇలా వారానికి రెండుసార్లు ఇలా చేయడం వల్ల పాదాలు మృదువుగా మారడంతో పాటు, చక్కగా మెరుస్తాయి.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# శీతాకాలంలో మీ పిల్లల కళ్లను రక్షించడానికి..





శీతాకాలంలో పిల్లల కళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ఎందుకంటే.. కఠినమైన వాతావరణం వారి కళ్ల పై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అలెర్జీలు, కంటి వాపు, పొడిబారడం, కళ్ల నుంచి నీరు రావడం, కండ్లకలక వంటి సాధారణ వైరల్ ఇన్‌ఫెక్షన్లు.. ఎక్కువగా ఎటాక్ చేస్తుంటాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని ఈ సీజన్‌లో మీ పిల్ల కంటి ఆరోగ్యంపై మరింత కేర్ తీసుకుంటే మంచిది. కోయంబత్తూర్‌లోని శంకర ఐ హాస్పిటల్‌లోని పీడియాట్రిక్ ఆప్తాల్మాలజిస్ట్ డాక్టర్ రాజేష్ ప్రభు.. చలికాలంలో చిన్నారుల కంటి సంరక్షణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో మనకు వివరించారు.

రెప్పలు వేయమని గుర్తుచేయండి.. సాధారణంగా కొన్ని సెకన్లకోసారి కళ్లు ఆర్పుతాం. దీని ద్వారా కళ్లకు అలసట తగ్గడమే కాదు.. పొడిబారకుండానూ ఉంటాయి. ఈ డిజిటల్ జనరేషన్‌లో పిల్లలు ఫోన్లకు బాగా ఎడిక్ట్ అయ్యారు. గ్యాడ్జెట్లను చూసేప్పుడు కన్నులు ఆర్పడం మర్చిపోతూ ఉంటారు. దీంతో కళ్ల మంటలు, నీరు కారడం, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి. కనురెప్పలు వేయమని వారికి, తరుచు గుర్తుచేయండి. అంతేకాదు, ఓ నిమిషం పాటు అదేపనిగా కనురెప్పలు మూయడం, తెరవడం చేయమనండి. అలాగే రోజులో గుర్తుంచుకొని మరీ ఇలా కొన్ని సెకన్లు చేయమనండి. కంటిచూపు సమస్యలు రాకపోవడమే కాదు, ఏకాగ్రతా పెరుగుతుంది.

సరిపడా నీరు తాగిపించండి.. సరిపడా నీళ్లు, ద్రవ పదార్థాలు తీసుకుంటే.. శరీరం హైడ్రేట్‌గా ఉంటుంది. సరిపడా నీళ్లు శరీరాన్ని క్లీన్ చేస్తుంది, టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. అంతేకాకుండా.. కంటి ఒతత్తిడిని తగ్గిస్తతుంది. మీ చిన్నారి హైడ్రేట్‌గా ఉండటానికి సరిపడా నీరు, ద్రవ పదార్థం అందించండి. రోజుకు కనీసం 8 గ్లాసుల నీరు ఇవ్వండి.

పైకి.. కిందకి..గంటల కొద్దీ చదవడం, అదే పనిగా గ్యాడ్జెట్లను చూస్తూ కూర్చోవడం .. కళ్లపై ఒత్తిడిని పెంచుతుంది. రెండు కళ్లనూ పైకీ, కిందకీ నెమ్మదిగా పలుమార్లు తిప్పాలి. తర్వాత అన్ని మూలలూ కలిసేలా గుండ్రంగా తిప్పాలి. ఇలా మూడు సెట్లలా చేయిస్తే చాలు. ఈ వ్యాయామం కంటిని ఆరోగ్యంగా ఉంచుతుంది. శీతాకాలం ఎండ తక్కువగా ఉన్నా.. యూవీ కిరణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి కంటికి హాని చేస్తాయి. మీ చిన్నారి కంటిని రక్షించడానికి.. వాళ్లు కూలింగ్ గ్లాసెస్ ధరించేలా చూసుకోండి. కళ్లద్దాలు.. పొగమంచు, వాయు కాలుష్యం నుంచి కూడా వారి కళ్లను రక్షిస్తాయి. రెండు అరచేతులను ఒకదానికొకటి మృదువుగా రుద్దుకొని కాస్త వేడి పుట్టగానే వాటిని కళ్లపై ఉంచుకోమని చెప్పాలి. దీంతో కళ్లకు రక్తప్రసరణ బాగా జరుగుతుంది. దృష్టి సంబంధిత సమస్యలు రావు. ఇలా 15 సార్లు చేయించాలి. ఆపై మనసులో ఏదైనా ఒక వస్తువును తలచుకుంటూ కళ్లు మూసుకొని అయిదు నిమిషాలు ధ్యానం చేయమనండి. ఇదీ కళ్ల ఆరోగ్యాన్ని రక్షిస్తుంది.

# కడుపు ఇన్ఫెక్షన్ ఉన్నవారు ఇవి తింటే..

















కొందరికి తీసుకున్న ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోవడం, గ్యాస్ట్రిక్ సమస్యలు, వికారం, వాంతులు వంటి సమస్యలు ఇబ్బంది పెడుతుంటాయి. ఇవి కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా కావచ్చు. దీన్ని స్టమక్ బగ్ అని కూడా పిలుస్తుంటారు. ఇది జీర్ణవ్యవస్థకు వాపు కలిగించే ఒక ఇన్ఫెక్షన్. ఇది సాధారణంగా.. నోరోవైరస్, రోటవైరస్ కారణంగా వస్తుంది. ఈ ఇన్ఫెక్షన్ కారణంగా.. వికారం, వాంతులు, అతిసారం, జ్వరం, పొత్తికడుపు నొప్పి వంటి సమస్యలు ఎదురవుతాయి. ఆరోగ్యకరమైన ఆహారంతో.. కడుపులో ఇన్ఫెక్షన్‌ను నయం చేయలేనప్పటికీ.. దీని లక్షణాలను తగ్గించడానికి కొన్ని ఫుడ్స్ సహాయపడతాయి, ఇవి సమస్య నుంచి త్వరగా కోలుకోవడానికి మద్దతు ఇస్తాయి. విరేచనాలు, వాంతులు డీహైడ్రేషన్‌కు దారితీస్తాయి. అందుకే కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా బాధపడేవారు.. సరిపడా నీళ్లు తాగడం చాలా ముఖ్యం. కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా బాధపడేవారు ఎలాంటి ఫుడ్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

అల్లం.. అల్లంలో శక్తివంతమైన యాంటీఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి కడుపు లైనింగ్‌కు ఉపశమనం ఇస్తాయి. అల్లం వికారం నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడుతుంది. కడుపు ఇన్ఫెక్షన్ నుంచి.. ఇబ్బంది పడేవారు, అల్లం టీ తీసుకుంటే కడుపు ఇన్ఫెక్షన్ లక్షణాల నుంచి ఉపశమనం ఇస్తుంది. వారి డైట్‌లోనూ అల్లం చేర్చుకుంటే మంచిదని నిపుణులు అంటున్నారు.

అరటిపండ్లు.. అరటిపండ్లు.. సులభంగా జీర్ణమవుతుంది. అరటిపండ్లలోని ఫ్యాట్స్, పిండిపదార్థాలు, ప్రొటీన్, ఫైబర్, పొటాషియం, ఫాస్పరస్, పెక్టిన్, సుక్రోజ్, ఫ్రక్టోజ్, గ్లూకోజ్, విటమిన్-సి, విటమిన్-బి6 వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అరటిపండ్లలోని ఫైబర్ పేగు కదలికలను మెరుగుపరుస్తుంది. ఇది జీర్ణక్రియకు మేలు చేస్తుంది. కడుపు ఇన్ఫెక్షన్లతో బాధపడేవారు.. పండిన అరటిపండ్లు, అరటిపండు స్మూతీ తీసుకోవాలని నిపుణులు అంటున్నారు.

టోస్ట్.. నార్మల్ టోస్ట్ కడుపులోని అధిక యాసిడ్‌ను గ్రహిస్తుంది. ఇది కడుపు ఇన్ఫెక్షన్ నుంచి ఉపశమనం అందిస్తుంది. మీ డైట్‌లో హోల్‌గ్రేయిన్, గ్లూటెన్ ఫ్రీ టోస్ట్ తీసుకోండి.

పెరుగు.. పెరుగులో ప్రోబయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ గట్‌లోని ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను సమతుల్యను పునరుద్ధరిస్తాయి. కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా ఇబ్బందిపడేవారు వారి డైట్‌లో పెరుగు తీసుకోవాలని నిపుణులు అంటున్నారు.

అన్నం.. తెల్ల అన్నం కడుపుకు సున్నితంగా ఉంటుంది, సులభంగా జీర్ణమవుతుంది. దీనిలో కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శక్తి స్థాయిలను తిరిగి నింపడానికి సహాయపడతాయి.

చికెన్, కూరగాయలు సూప్.. కడుపు ఇన్ఫెక్షన్ కారణంగా ఇబ్బంది పడేవారు.. చికెన్, కూరగాయలు సూప్ తీసుకుంటే..కడుపుకు సున్నితంగా ఉంటుంది, శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి సహాయపడతాయి. వీటిలో విటమిన్లు, మినరల్స్ కూడా అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియకు కూడా మేలు చేస్తుంది.,

లీన్ ప్రోటీన్.. ఉడికించిన చికెన్, చేపలు, టోఫు వంటి లీన్ ప్రొటీన్ మూలాలను తీసుకోవడం వల్ల కండరాల కణజాలాన్ని బాగు చేయడాని, నిర్వహించడానికి తోడ్పడతాయి. ఎక్కువ మసాలాలు లేకుండా.. మైల్డ్‌గా తీసుకోండి.

చామంతి టీ.. చమోమిలే టీలో ఓదార్పు గుణాలు ఉన్నాయి, ఇది కడుపు నొప్పి నుంచి ఉపశమనం ఇవ్వడానికి.. తోడ్పడతాయి. ఇది జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. ఇది ప్రశాంతమైన నిద్రను ప్రోత్సహిస్తుంది. కడుపు ఇన్ఫెక్షన్లతో బాధపడేవారు.. చామంతి టీ తీసుకోవాలని నిపుణులు అంటున్నారు.



# గ్రీన్ సిగ్నల్..?

టాలీవుడ్ హీరో నితిన్ చాలాకాలంగా సక్సెస్ కోసం కష్టపడుతున్నారు. 'భీష్మ' తర్వాత మళ్లీ ఆ రేంజ్ హిట్టు కోసం పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నిస్తూనే ఉన్నారు. గడిచిన ఐదేళ్లలో ఏడు సినిమాలు చేస్తే.. వేటికవే బాక్సాఫీస్ దగ్గర డిజప్పాయింట్ చేశాయి. గతేడాది వచ్చిన 'రాబిన్ హుడ్', 'తమ్ముడు' సినిమాలపై నితిన్ తో పాటుగా ఆయన అభిమానులు కూడా బోలెడన్ని ఆశలు పెట్టుకున్నారు, కానీ రెండూ డిజాస్టర్లుగా మారాయి. దీంతో ఈసారి ఎలాంటి సినిమా చేస్తాడు? ఎవరితో చేస్తాడు? అనేది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో నితిన్ బ్యాక్ టూ బ్యాక్ రెండు చిత్రాలకు కమిట్ అయ్యారు.

వర్సటైల్ డైరెక్టర్ వీఐ ఆనంద్ దీనికి దర్శకత్వం వహించనున్నారు. పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాస సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇదొక సైన్స్ ఫిక్షన్ ఎంటర్‌టైనర్. సినీ ప్రేక్షకులకు ఇప్పటి వరకు చూడని సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించే సినిమా ఇదని చెబుతున్నారు. అయితే ఈ సినిమాలో నితిన్ పాత్రకు సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ చక్కర్లు కొడుతోంది.

నితిన్ 36' సినిమా సైన్స్ ఫిక్షన్ జోనర్ లో అన్నదమ్ముల కథాంశంతో తెరకెక్కుతోందని టాక్ వినిపిస్తోంది. అంతేకాదు ఇందులో నితిన్ ద్విపాత్రాభినయం చేయనున్నారని అంటున్నారు. నితిన్ గతంలో కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో 'అల్లరి బుల్లోడు' అనే సినిమాలో డబుల్ రోల్ చేశారు. 2005లో వచ్చిన ఈ చిత్రం ప్లాప్ అయింది. రెండు దశాబ్దాల తర్వాత మరోసారి డ్యూయల్ రోల్ లో కనిపించబోతున్నారని ఓ న్యూస్ బయటకి వచ్చింది.

వీఐ ఆనంద్ సినిమా రెగ్యులర్ షూట్ స్టార్ట్ కాకముందే, నితిన్ మరో దర్శకుడికి ఓకే చెప్పారని తెలుస్తోంది. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో 'ఆయ్' అనే సినిమాతో డైరెక్టర్‌గా పరిచయమైన అంజి కె. మణిపుత్ర.. డెబ్యూతోనే మంచి హిట్టు కొట్టాడు. అతడు ఇటీవల నితిన్ కు ఓ స్టోరీ నేరేట్ చేశారట. అది నచ్చడంతో హీరో సైడ్ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిందని అంటున్నారు. ఈ ప్రాజెక్ట్ ని నితిన్ తన స్వంత బ్యానర్ శ్రేష్ఠ మూవీస్ లో చేయాలని ఆలోచిస్తున్నారట. మరి వీఐ ఆనంద్, అంజి కథల్లో ముందుగా ఏది సినిమాగా రెడీ అవుతుందో చూడాలి.

# నటించాలని ఉంది



టాలీవుడ్‌లో కొన్ని దశాబ్దాలుగా తనదైన శైలి, అభిమానుల అపారమైన ప్రేమతో నందమూరి బాలకృష్ణ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. వయసుతో సంబంధం లేకుండా ఆయనలో కనిపించే ఎనర్జీ, డైలాగ్ డెలివరీ, మాస్ ఆరా ఇప్పటికీ అదే స్థాయిలో కొనసాగుతోంది. బాలయ్య సినిమా రిలీజ్ అంటే థియేటర్‌లో పండగ వాతావరణం కనిపిస్తుంది. అభిమానులతో ఆయనకు ఉన్న అనుబంధం, తెరపై చూపించే మాస్ పవర్, బయట చాలా సింపుల్‌గా కనిపించే ఆయన వ్యక్తిత్వం బాలయ్య క్రేజ్‌ను ఇంకా పెంచుతూనే ఉన్నాయి. అందుకే కొత్త తరం హీరోయిన్ల నుంచీ, ఒకప్పుడు స్టార్ హీరోయిన్ల వరకు అందరూ ఆయనతో మళ్లీ స్క్రీన్ షేర్ చేసుకోవాలని కోరుకుంటుంటారు.

ఇటీవల అదే విషయాన్ని మరోసారి గుర్తు చేశారు సీనియర్ నటి లయ . తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో బాలకృష్ణతో తన అనుభవాలను ఆమె ఎంతో ఉత్సాహంగా షేర్ చేశారు. “బాలయ్య గారు సెట్లో ఉన్నారంటే వాతావరణమే మారిపోతుంది. ఆయన చాలా డిసిప్లిన్‌తో ఉంటూనే, చుట్టూ ఉన్నవారిని నవ్విస్తూ పాజిటివ్ ఎనర్జీ పంచుతారు. ఆయనతో కలిసి పని చేయడం నా కెరీర్‌లో ఒక మధుర జ్ఞాపకం” అని లయ చెప్పిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అవకాశం వస్తే మళ్లీ ఆయనతో నటించాలని తనకు కోరికగా ఉందని కూడా ఆమె తెలిపారు. ఈ వ్యాఖ్యలపై నెటిజన్లు స్పందిస్తూ.. “బాలయ్య అంటే అలాగే ఉంటుంది మరి” అంటూ కామెంట్లు చేస్తున్నారు. బాలకృష్ణ,లయ కలయికలో వచ్చిన చిత్రం విజయేంద్ర వర్మ . 2004 డిసెంబర్ 15న విడుదలైన ఈ చిత్రానికి స్వర్ణ సుబ్బారావు దర్శకత్వం వహించగా, కొండా కృష్ణంరాజు నిర్మాతగా వ్యవహరించారు. అయితే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయింది. అయితే షూటింగ్ సమయంలో బాలయ్యతో ఉన్న అనుబంధం, సెట్స్‌లో జరిగిన సరదా క్షణాలను లయ ఇప్పటికీ గుర్తు చేసుకోవడం విశేషం.

# అప్పుడు ఇప్పుడు

కొత్త చిత్రాలు వస్తున్నా.. బాక్సాఫీసు దగ్గర పోటీ పెరుగుతున్నా 'ధురంధర్' చిత్రం హవా ఇంకా కొనసాగుతూనే ఉంది. రణ్‌వీర్ సింగ్, అక్షయ్ ఖన్నా , సంజయదత్ తదితరులు నటించిన ఈ చిత్రం జోరు తగ్గకుండా రెండు నెలలుగా బాక్సాఫీసు దగ్గర సందడి చేస్తూనే ఉంది. ఓటీటీలో వచ్చిన తర్వాత వసూళ్లు కొంత మేరకు తగ్గాయి కానీ బాక్సాఫీసు దగ్గర ఆ ప్రభావం అలాగే ఉంది. రూ. 280 కోట్లు బడ్జెట్‌తో తయారైన 'ధురంధర్' చిత్రం ఇప్పటికే రూ. 1304.5 కోట్లు వసూలు చేసి టాప్ ఫోర్ గ్రాసర్స్‌లో ఒకటిగా నిలిచింది.


ఆరు గల్ఫ్ దేశాల్లో ఈ సినిమాను నిషేధించారు కానీ లేకపోతే మరో రూ. వంద కోట్లు అదనంగా వసూలు చేసి ఉండేదేమో. చిత్ర నిర్మాత జ్యోతి దేశ్‌పాండే తమ సినిమా సక్సెస్ పై ఆనందం వ్యక్తం చేస్తూ 'యాభై ఏళ్ల క్రితం వచ్చిన 'షోలే' సినిమాను జనం పదేపదే చూశారు. అందులో నటుల గురించి, డైలాగుల గురించి ఎంతో చెప్పుకున్నారు. మళ్లీ ఇంతకాలానికి 'ధురంధర్' చిత్రానికి అటువంటి ఘనత దక్కింది. రెండు నెలలుగా మా సినిమాను చూసిన వాళ్లే మళ్లీ మళ్లీ చూశారు. ఇటువంటి రికార్డు మరే చిత్రానికీ లేదని చెప్పగలను. ఈ విజయం మాది కాదు.. ప్రేక్షకులది. డబ్బుతో కొనలేని విజయం ఇది' అని అన్నారు.

మార్చి 19న విడుదలయ్యే 'ధురంధర్ 2' చిత్రం మీద జ్యోతి పూర్తి నమ్మకంతో ఉన్నారు. ఆదిత్య ధర్ దర్శకత్వంలో 'ధురంధర్' చిత్రం రెండు భాగాలను ఒకేసారి షూట్ చేశాం. అయితే మొదటి భాగం విజయం సాధించి ఉండకపోతే రెండో భాగం విషయం మరచిపోయే వాళ్లం. కానీ మా సినిమా హిట్ అవుతుందనే నమ్మకం ముందు నుంచీ ఉంది. రెండో భాగం మరింత ఆకట్టుకుంటుందని నా నమ్మకం. అందుకే ఐదు భాషల్లో ఒకేసారి విడుదల చేస్తున్నాం' అని చెప్పారు జ్యోతి పాండే. మార్చి 19న 'ధురంధర్ 2' తెలుగులోనూ విడుదల కానుంది.





# వివాదంలో...



కన్నడ స్టార్ హీరో యష్ కథానాయకుడిగా నటిస్తున్న భారీ చిత్రం 'టాక్సిక్' మొదటి నుంచే భారీ అంచనాలతో వార్తల్లో నిలుస్తోంది. KGF సిరీస్ తర్వాత యష్ నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తి నెలకొంది. డార్క్, ఇంటెన్స్ టోన్‌తో రూపొందుతున్న ఈ సినిమాను అంతర్జాతీయ ప్రమాణాలతో తెరకెక్కిస్తున్నామని మేకర్స్ ఇప్పటికే స్పష్టం చేశారు. అయితే విడుదలకు ముందే ఈ చిత్రం వరుస వివాదాల్లో చిక్కుకోవడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రానికి మలయాళ దర్శకురాలు గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. విజువల్స్, కథన శైలి పరంగా కొత్త అనుభూతిని అందించేలా టాక్సిక్‌ను రూపొందిస్తున్నట్లు యూనిట్ చెబుతోంది. టెక్నికల్ టీమ్ విషయంలోనూ ఎక్కడా రాజీ పడకుండా, వరల్డ్ క్లాస్ టెక్నిషియన్లను తీసుకున్నారు. సినిమాటోగ్రఫీ, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, ప్రొడక్షన్ డిజైన్ అన్నీ కలిసి ఈ సినిమాకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలవనున్నాయని యూనిట్ చెబుతోంది. 'టాక్సిక్'లో యష్ ఇప్పటివరకు చూడని డిఫరెంట్ షేడ్‌లో కనిపించనున్నారని టీజర్ ద్వారా క్లారిటీ వచ్చింది.

అయితే తాజాగా 'టాక్సిక్' సినిమా తీవ్ర వివాదంలో చిక్కుకుంది. బెంగళూరులోని పీణ్య,జలహళ్లి ప్రాంతం సమీపంలో షూటింగ్ జరుపుకున్న సమయంలో అటవీ భూమిలో వేలాది చెట్లను అక్రమంగా నరికివేశారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. మొదట ఆరోపణలుగా వినిపించిన ఈ అంశం ఇప్పుడు నిజమని కర్ణాటక అటవీ శాఖ తేల్చడంతో పరిస్థితి మరింత తీవ్రమైంది. షూటింగ్ కోసం అనుమతి తీసుకున్నప్పటికీ, అనుమతి పరిమితులను దాటి అడవిలో చెట్లు నరికివేయడం నేరమని అటవీ శాఖ స్పష్టం చేసింది. ఈ విషయంపై అటవీ శాఖ మంత్రి స్వయంగా ఆ ప్రాంతాన్ని సందర్శించి ఫొటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వివాదం మరింత ముదిరింది.

చాలా రోజుల తర్వాత తాజాగా టాక్సిక్ యూనిట్‌పై అధికారికంగా ఎఫ్ఐఆర్ నమోదు కావడం ఇండస్ట్రీలో సంచలనంగా మారింది. సినిమా మేకర్స్‌తో పాటు, భూమిని లీజుకు ఇచ్చిన వ్యక్తులపైనా కేసులు నమోదు చేసినట్లు సమాచారం. చట్టపరమైన అనుమతులు లేకుండా అటవీ భూమిలో చెట్లను నరికివేయడం శిక్షార్హమైన నేరమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ వ్యవహారం టాక్సిక్ విడుదలపై ప్రభావం చూపుతుందా? అనే చర్చలు కూడా మొదలయ్యాయి.





# నవ్వులే నవ్వులు

తరుణ్ భాస్కర్, రైటర్-డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్‌తో కలిసి మరో యూనిక్ మూవీతో రాబోతున్నారు. 'గాయపడ్డ సింహం' అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సప్తస్వ మీడియా వర్క్స్, పిఓవి స్టోరీస్, జీ స్టూడియోస్ బ్యానర్లపై కళ్యాణ చక్రవర్తి మంథిన, భాను కిరణ్ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేష్ బన్సల్ నిర్మించారు. దర్శకుడు పవన్ సాదినేని ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ వేసవిలో సినిమా విడుదల అవుతుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. హీరో తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ,'కొంతమందికి అమెరికా వెళ్లాలని లక్ష్యం ఉంటుంది. కానీ వీసాలు చాలాసార్లు రిజెక్ట్ అవుతుంటాయి. దానికి చాలా నవ్వుకునే కారణాలు ఉంటాయి. నిజంగా అదొక ప్రపంచం.

ఇలాంటి కథతో కశ్యప్ వచ్చినప్పుడు విపరీతంగా ఎంజాయ్ చేశాను. ఆ యూనిక్ ట్రీట్మెంట్‌కి ఫిదా అయిపోయాను. ఆడియన్స్ కూడా ఫిదా అవుతారని నమ్మకం ఉంది. స్క్రీన్‌లో చూసినప్పుడు నవ్వుతూనే ఉంటారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. థియేటర్లలో లాఫ్ రైడ్ ఉంటుంది' అని అన్నారు. 'సినిమాని ఒక ఆడియన్‌గా విన్నాను. చాలా ఫన్నీగా ఉంటుంది. డైరెక్టర్ చాలా చక్కగా తీశారు' అని హీరోయిన్ ఫరియా అబ్దుల్లా చెప్పారు. డైరెక్టర్ కశ్యప్ మాట్లాడుతూ,'ఓ యూనిక్ కథతో మీ ముందుకు రాబోతున్నాం' అని తెలిపారు. నిర్మాతలు మాట్లాడుతూ,' ఈ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది.

# పాన్ ఇండియా ప్రాజెక్ట్

టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కెరీర్ ప్రస్తుతం ఫుల్ స్వింగ్‌లో ఉంది. వరుస ఫెయిల్యూర్స్ తర్వాత సరైన కమ్‌బ్యాక్ కోసం ఎదురుచూసిన కిరణ్... క, K- ర్యాంప్ చిత్రాలతో తన రేంజ్‌ను పూర్తిగా మార్చేసుకున్నాడు. ముఖ్యంగా 'క' మూవీతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు దక్కించుకోగా 'K-ర్యాంప్' అతడి కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచి మార్కెట్‌ను మరింత పెంచింది. ఈ విజయాలతో కిరణ్ అబ్బవరం ఇప్పుడు తన కెరీర్‌లో మరో భారీ అడుగు వేయడానికి సిద్ధమయ్యాడు. 'K-ర్యాంప్' మూవీ ప్రమోషన్స్ సమయంలోనే పాన్ ఇండియా సినిమా చేయబోతున్నట్టు ప్రకటించిన కిరణ్ ఇప్పుడు ఆ ప్రాజెక్ట్‌ను అధికారికంగా సెట్స్‌పైకి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది. బాలీవుడ్‌కు చెందిన ప్రేరణా అరోరా, జీ స్టుడియోస్ అధినేత ఉమేష్ బన్సాల్ కలిసి ఈ భారీ పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు కీర్తన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కిరణ్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ సినిమా, మైథలాజికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనుందని సమాచారం.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పురాణ గాథల ఆధారంగా రూపొందుతున్న ఈ కథలో భక్తి, భావోద్వేగాలు, డ్రామాతో పాటు హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు కీలకంగా ఉండనున్నాయి. ఈ సినిమా కోసం మేకర్స్ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించబోతున్నారని సమాచారం. వరల్డ్ క్లాస్ విజువల్స్, గ్రాండ్ వరల్డ్ బిల్డింగ్, అంతర్జాతీయ స్థాయి టెక్నికల్ వాల్యూస్‌తో సినిమాను రూపొందించేందుకు ప్రీ-ప్రొడక్షన్ పనులు ఇప్పటికే శరవేగంగా సాగుతున్నాయి. ఈ చిత్రానికి బాలీవుడ్‌కు చెందిన ఓ టాప్ డైరెక్టర్ దర్శకత్వం వహించనున్నారని తెలుస్తోంది.

మరోవైపు హీరోయిన్ సెలక్షన్ కూడా ఈ ప్రాజెక్ట్‌లో హాట్ టాపిక్‌గా మారింది. కిరణ్ అబ్బవరం చేస్తున్న తొలి పాన్ ఇండియా సినిమాలో బాలీవుడ్ బ్యూటీని తీసుకోవాలని మేకర్స్ ఆసక్తిగా ఉన్నారట. ఆమె డేట్స్ కుదరకపోతే టాలీవుడ్‌కు చెందిన స్టార్ హీరోయిన్‌ను ఎంపిక చేసే ఆలోచనలో ఉన్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. నటీనటులు, టెక్నికల్ టీమ్ విషయంలోనూ ఎలాంటి రాజీ పడకుండా, బెస్ట్ ఆఫ్ ది బెస్ట్‌ను తీసుకురావాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారని సమాచారం.

సెప్టెంబర్ నెలలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోందట. సినిమా టైటిల్, దర్శకుడు, తారాగణం, టెక్నికల్ టీమ్ వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు. షార్ట్ ఫిల్మ్స్ ద్వారా కెరీర్ ప్రారంభించి 'రాజావారు రాణిగారు' చిత్రంతో హీరోగా మారాడు. ఆ తర్వాత SR కళ్యాణమండపం, వినరో భాగ్యము విష్ణుకథ వంటి సినిమాలతో మంచి గుర్తింపు సంపాదించాడు. అయితే 'క' సినిమా అతడి కెరీర్‌ను పూర్తిగా మలుపుతిప్పింది. ప్రస్తుతం చెన్నై లవ్ స్టోరీ, అలాగే 'క 2' సినిమాలతో బిజీగా ఉన్న కిరణ్.. ఇప్పుడు పాన్ ఇండియా ప్రాజెక్టును లైన్లో పెట్టడం ఆసక్తికరంగా మారింది.





# మరో సినిమా

'శంబాల' చిత్రంతో హిట్ అందుకున్నారు ఆది సాయి కుమార్ తాజాగా ఆయన హీరోగా, వేదిక హీరోయిన్‌గా నటించిన హారర్ థ్రిల్లర్ 'జంగిల్' . త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఫ్రైడే పిక్చర్స్ బ్యానర్ మీద రాఘవ రెడ్డి పబ్బతి తెలుగులో విడుదల చేయడానికి సిద్ధమయ్యారు. థియేట్రికల్, శాటిలైట్, డిజిటల్ రైట్స్‌తో పాటు అన్ని హక్కులను ఫ్రైడే పిక్చర్స్ పొందటం విశేషం. ప్రస్తుతం 'జంగిల్' సినిమా పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. ఫైనల్ వీఎఫ్ఎక్స్ వర్క్స్ శరవేగంగా కొనసాగుతున్నాయి. సరికొత్త కథనం, ఒళ్లు గగుర్పొడిచే నేపథ్యం, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమా రూపొందింది. ఆది సాయికుమార్ పూర్తిగా భిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. వేదిక పాత్ర సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. హారర్‌తో పాటు సస్పెన్స్, థ్రిల్లర్ అంశాలను సమపాళ్లలో మేళవించిన ఈ సినిమా ప్రేక్షకులను చివరి వరకు కట్టిపడేస్తుంది. త్వరలో ఫస్ట్ లుక్, ట్రైలర్ ను విడుదల చేస్తాం' అని మేకర్స్ తెలిపారు.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.